నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | 4 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

ఉదండాపూర్ రిజర్వాయర్‌ను పరిశీలన



బాలానగర్ : పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశానుసారంగా తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కన్నా గోపంగా కడుతున్న ఉదండాపూర్ 17 టీఎంసీలు కర్వేనా 18టీఎంసీలు, టానీల్ లో(సొరంగం) వెళ్లి చూశారు. జడ్చర్ల నియో జకవర్గానికి షాద్‌నగర్. హైదరాబాద్ తాగడానికి నీలకు ఇబంది లేకుండా రైతుల కష్టాలను తీర్చడానికి. కడుతున్న ఈ ప్రాజెక్ట్ భావి తరలాలకు గుర్తుండే టట్టు చేస్తున్న ముఖ్యమంత్రికి ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలోబాలానగర్ గ్రామ నాయకులు పార్టీ ప్రసి డెంట్ శ్రీనివాస్ రావు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట్ చారి, గణేష్‌గౌడ్,ఆచారి సర్పంచ్,శ్రీనివాస్ యాదవ్ సర్పంచ్,రవికుమార్ గ్రామ అధ్యక్షులు,భాస్కర్, అప్సర్ ఖాన్ , నరస్ రెడ్డి , శ్రీనివాస్ చారి, కాటికే రాజు , ప్రేమ్ పుట్టాలా కృష్ణ , శివ ముదిరాజ్ , చిల్కమర్రి నర్సింలు, దాసరి చిన్నా తదితరులు ప్రాజెక్ట పనులను పరిశీలించారు.

నేడు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రాక

నవ తెలంగాణ- మిడ్జిల్



సోమవారం ఉదయం11:00లకుబోయిన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి హాజరు అవుతున్నారని సర్పంచ్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల ప్రజా ప్రతినిధులు సర్పంచ్ లు ఎంపీటీసీలు మండల బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు కాగలరని తెలిపారు.

ప్రచార ఆర్భాటాలు

- ఆరు నెలల క్రితం పూర్తయిన పనులకు ప్రారంభత్సవాలు
- మంజూరు కాకపోయినా పనులకు భూమి పూజ
- పింఛన్లు రైతుబంధు పేరుతో ఏ కరువు
- ప్రత్యేక హామీలు ఇవ్వని బీఆర్ఎస్
- ప్రత్యామ్నాయ పార్టీల వైపు ప్రజల చూపు

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



(ఫైల్ ఫోటో)

రాష్ట్ర ఏర్పడిన తర్వాత మహబూబ్‌నగర్ జిల్లాకు కొత్తగా అభివృద్ధి ఏమీ లేదు. వలసలకు మారుపేరుగా నిలిచిన పాలమూరు పేదల తలరాత మార్చడానికి ఏ ఒక్క పథకం అమలు చేయలేదు. జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్ కళాశాల రావడానికి తన వంతు కృషి చేస్తానన్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాటలు నీటి మూటలుగానే మిగిలాయి. ఇండస్ట్రియల్ కారిడార్ గా ఏర్పాటుచేసి పరిశ్రమలను స్థాపిస్తామని హామీ ఇచ్చారు. సైనిక పాఠశాల కేంద్రీయ విశ్వవిద్యాలయాలతో పాటు ఫుడ్ ప్రాసెస్ యూనిట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో ఏ ఒక్కటి ఆయన తీసుకురాలేదు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్లు రైతుబంధు ఉచిత విద్యుత్తు తప్ప ప్రజలకు చెప్పుకోవడానికి ఏమి మిగలలేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు నలుగురు ఎమ్మెల్సీలు ఉన్నారు. సమస్యలతో బాధపడుతున్న ప్రజలను ఓదార్చి వారికి భరోసా కల్పించే పరిస్థితులు లేవు. శ్రీరంగసముద్రం బీమా మక్తల్ పరిధిలో అనేక గ్రామాలు నీట మునిగాయి. వీరికి కనీసం భరోసా కల్పించే పరిస్థితులు లేవు. కొత్తకోట మండలం కానాయిపల్లి రిజర్వాయర్ నేటికీ పూర్తి కాలేదు వారికి అందాల్సిన నష్టపరిహారం ఇవ్వలేదు. నాగర్ కర్నూల్ జిల్లాలో మార్కండేయ లిఫ్టు అచ్చంపేట నియోజకవర్గంలో చెన్నకేశవ గిఫ్టు ద్వారా ఏజెన్సీ ప్రాంతమైన నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచులకు సాగు తాగునీరు అందిస్తామన్నారు. పనులను ఆరు నెలల్లో పూర్తి చేసి నీటిని విడుదల చేస్తామని పాదయాత్రలో తెలిపారు. హామీ ఇచ్చి భూమి పూజ చేసి సంవత్సరం కావస్తున్నా ఇప్పటికీ మార్కండేయ గిఫ్ట్ పనులు సగం లోనే ఆగిపోయాయి. చెన్నకేశవ లిఫ్టు పనులకు సంబంధించి ఇప్పటికీ డీ పీ ఆర్ సిద్ధం కాలేదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చివరి ఆరవ రిజర్వాయర్ లక్ష్మీదేవి పల్లి పై ఇప్పటికీ ఒక ప్రణాళిక లేదు. ఉదండాపూర్ కరివేన వట్టెం రిజర్వాయర్ల పరిధిలో నీటి ముంపుకు గురైన రైతులు కోర్టు గుమ్మం ఎక్కారు. నార్లాపూర్ రిజర్వాయర్ పరిధిలోని కుడికిల రైతులు సైతం కోర్టుకు తమ విన్నపాన్ని చెప్పుకున్నారు. కోర్టులో పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ కు సంబంధించిన కేసు ఉండగానే ప్రభుత్వం ద్వారా నీటిని విడుదల చేస్తామని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు తప్ప స్థానిక ఎమ్మెల్యేల గొప్పతనం ఏమీ లేదు. అందుకే ఈసారి జిల్లా ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు చూస్తున్నారు.

కాంగ్రెస్ వైపు ప్రజల చూపు

రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లా ప్రజలు అత్యధిక స్థానాల్లో టిఆర్ఎస్ ను ఆదరించారు. ఎంతోమంది పేదల అసలు ఆడియో ఆశలుగా మారాయి. దీంతో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రజాపు నాది కాంగ్రెస్‌కు ఉంది. అయితే గ్రూపు తగదాలుగా ఉండటంవల్ల ఆ పార్టీపై ప్రజలు కొంత అసహనంగా ఉన్నారు. పార్టీ అభ్యర్థులను ప్రకటించి బాధ్యతలు అప్పగిస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం సునాయాసం. కల్వకుర్తి,జడ్చర్ల, కొల్లాపూర్, నాగర్ కర్నూల్ వనపర్తి, గద్వాల, వంటి నియోజకవర్గం ఇద్దరికి మించి పోటీపడుతున్నారు. వీరందరినీ సమన్వయం చేసి ప్రజలకు ఐక్యంగా ఉన్నామని సూచనలిస్తే గెలుపు ఖాయమని విశ్లేషకులు చెబుతున్నారు.

> అధికార బీఆర్ఎస్ చేస్తున్నవన్నీ ప్రచార ఆర్భాటాలే. ఆరు నెలల క్రితమే పూర్తయిన పనులకు ఇప్పుడు ప్రారంభోత్సవాల పేరుతో హడావుడి చేస్తున్నారు. కొన్ని పనులకు అయితే నిధులు మంజూరు కాకపోయినా భూమి పూజ చేసి తమ గొప్పను చాటుకుంటున్నారు. పింఛన్లు రైతుబంధు తప్ప మరో పథకం నాయకుల నోట రావడం లేదు. టిఆర్ఎస్ నాయకులు ఎన్నికల ముందు చేస్తున్న హడావుడి చూస్తుంటే ప్రజలకు ఏమాత్రం భరోసా ఇచ్చే విధంగా కనిపించడం లేదు. ముఖ్యంగా తమకు నమ్మకం కలిగించే పార్టీలవైపు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు చూస్తున్నారు.

కాంగ్రెస్‌కు ప్రజా పునాది ఉంది



కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మంచి ప్రజా బలం ఉంది. ఇక్కడ సరైన అభ్యర్థిని గుర్తించి అభ్యర్థిత్వం ఖరారు చేస్తే ఖచ్చితంగా గెలుస్తామనే విధంగా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక్కడ బీఆర్ఎస్ ముందు గెలిచిన నాయకులు ప్రజలకు దూరం అయ్యారు. సర్వేలన్నీ అతనికి వ్యతిరేకంగా వస్తున్నాయి. ఇప్పటికైనా అధిష్టానం గుర్తించి బాధ్యులకు నియోజకవర్గంలో అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రావడం ఖాయం.

సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి
కల్వకుర్తి నియోజకవర్గం నాయకులు

70 రోజులకు చేరిన స్కూల్ స్వీపర్ల సమ్మె



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని గత 70 రోజులు కావస్తున్న ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి లేదని రాష్ట్ర అధ్యక్షులు ఘటన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల గౌడు అన్నారు. ఆదివారం దీక్షా శిబిరంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్కూల్ సీపర్ రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు నెలకు 1623 రూపాయలు, 4 వేలు కుటుంబం ఎలా గడుస్తాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు నెలకు కనీస వేతనం 27,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఈనెల ఐదున ఇందిర పార్క్ ధర్నా నిర్వహించి కమిషనర్ ఆఫీస్ ముట్టడిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కే నర్సింలు, బాల్నగర్ మండల అధ్యక్షులు యాదయ్య దేవరకద్ర మండల అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షురాలు జయమ్మ, బూత్ పూర్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, మండల అధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతా రెడ్డికి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారం



నవతెలంగాణ - మహబూబ్ నగర్

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవమును పురస్కరించుకుని పుడమి సాహితీ వేదిక తెలంగాణ వారిచే డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూటౌన్‌లో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జి. శాంతారెడ్డి అందుకున్నారు. ఈ పురస్కారమును అతిథులుగా హాజరైన శ్రీనాథ కవిసార్వభౌముడు వారసుడు కావూరి శ్రీనివాస శర్మ భక్త రామదాసు వారసుడు కంచర్ల శ్రీనివాస రావు,, గిడుగు వెంకట రామమూర్తి వారసుడు వెంకట నాగేశ్వర రావు, మొల్ల వారసుడు మున్నెల్లి శివశంకరయ్య పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు డా . చిలుముల బాల్ రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు.ఈ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ ,తోటి ఉపాధ్యాయులు , పండిత పరిషత్ రాష్ట్ర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి. జగదీశ్, ఎస్. నరసింహులు శ్రీనివాసులు, శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు.



రాష్ట్రంలో పాత పెన్షన్ సాధన.. సీఎం కేసీఆర్ కే సాధ్యం

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలో డా.వి.శ్రీనివాస్ గౌడ్ ఎక్సైజ్ శాఖ మంత్రి ని సిపిఎస్ ఉద్యోగులు కలిసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరుతూ, మీ సారథ్యంలో మన రాష్ట్రంలో పాత పెన్షన్ సాధన మన సీఎం కేసీఆర్ వల్లనే అవుతుందని దానికి మీరే ముందుండి నడిపించాలని మంత్రిని కలిసిన జిల్లా సీపీఎస్ నాయకులు విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండు లక్షలకు పైనున్న ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రధాన ఆకాంక్ష పాత పెన్షన్ పునరుద్ధరణకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకువెళ్లి సమస్య సాధనకు కృషి చేయాల్సిందిగా మంత్రి తెలియచేశారు. సిపిఎస్ యూనియన్ నాయకులు వివిధ సిపిఎస్ కార్యక్రమాలతో రూపొందించిన డాక్యుమెంటరీని మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి ,ప్రధాన కార్యదర్శి కేఎం చంద్రకాంత్, కోశాధికారి రాఘవేంద్ర , రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్ , రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి బింగి దొడ్డి వెంకటేష్, జిల్లా బాధ్యులు ఖాదర్, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, షంషీర్, కేశవర్ధన్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, గండీడ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అడ్డాకుల్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, విశాల్, హుస్సేన్, రాములు,వినోద్, సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరివెనకు పాలమూరు రంగారెడ్డి ద్వారా నీళ్లు

- నిర్మాణ రంగం ఊపందుకోవడంతో పెరిగిన ఉపాధి అవకాశాలు
- ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ భవన ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఒకప్పుడు వలసల జిల్లాగా పేరున్న మహబూబ్ నగర్ నేడు ఎవరూ ఊహించని విధంగా మహానగరంగా విస్తరిస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ వెనుక వైపు ఉన్న వడ్డెర బస్తీలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు తాగు నీటి కోసం గోస పడిన మహబూబ్ నగర్ ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. సమైక్య రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వలసలు పోయే పరిస్థితి ఉండేదని, అభివృద్ధి అంటే ఏమిటో తెలియని దుస్థితి ఉండేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహబూబ్ నగర్ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. రివర్స్ మైగ్రేషన్ ప్రారంభమైందని, నిర్మాణ రంగం ఊపందుకుందని మంత్రి తెలిపారు. భారీగా భవన నిర్మాణాలు జరగడం వల్ల మేస్త్రీలు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, పెయింటర్లు మొదలైన వారికి ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. ఈ రంగంపై ఆధారపడిన వ్యాపారాలు కూడా పెరిగాయన్నారు. గుర్తింపు పొందిన కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం ద్వారా అండగా నిలుస్తున్నామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నుంచి త్వరలో కరివెన రిజర్వాయర్ కు నీటి విడుదల చేస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సమీక రాష్ట్రంలో తిరిగి అన్యాయానికి గురైన ఈ ప్రాంతాన్ని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటితో సస్యశ్యామలం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించుకున్నారన్నారు. జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీటిని అందించడమే తమ అధ్యయమని ఈ సందర్భంగా మంత్రి స్పష్టంగా చేశారు. ప్రాజెక్టులకు నీటి విడుదలతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ ఛైర్మన్ కేసి నర్సింహులు, బీఆర్ఎస్ కెవి జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్ రెడ్డి, కౌన్సిలర్లు అంజాద్, అనంతరెడ్డి, ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు సలీం బాషా, అధ్యక్షుడు వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసు గౌడ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో శ్రీ హనుమాన్ కరాటే అసోసియేషన్ విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

నారాయణపేట పట్టణంలో ఆదివారం డ్రాగన్ షోటోకాన్ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో శ్రీ హనుమాన్ కరాటే అసోసియేషన్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ కే.వెంకటేశ్ తెలిపారు. ఈ పోటీల్లో అండర్ - 14 విభాగం కటాస్ లో జి గణేష్, అండర్-8 విభాగం కటాస్ లో వరుణ్ తేజ ప్రథమ స్థానంలో నిలిచి పతకాలు సాధించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఓటర్ లిస్ట్ పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ - బాలానగర్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఓటర్ లిస్టులు తప్పు తడక లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి ఆదివారం మండల పరిధిలోని హేమాజీపూర్ గ్రామంలో నిర్వహించారు. ఇంకా ఓటర్ లిస్ట్ నమోదు కాని వారిని చేర్పిస్తూ సవరణలు చేయాల్సిందిగా అంగన్వాడీ టీచర్లను సూచించారు ఎలాంటి తప్పులు తడకలు లేకుండా పక్కన నిర్వహించాలని కోరారు.



బెదిరింపులను సహించేది లేదు

- కార్యాచరణతో కార్యకర్తలను సమాయత్తం చేస్తాం
- ఎమ్మెల్సీ కుటుంబంతో కాంగ్రెస్‌కు నష్టం
- వ్యక్తిగత స్వార్థం కోసమే పార్టీ ఫిరాయింపులు
- ఎమ్మెల్సీ డిసీసీలపై నాగం ఫైర్
- మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



రాబోయే సాధారణ ఎన్నికలలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి బెదిరింపులు గుండాయిజం చేసిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కుటుంబం కుట్రలు కుతంత్రాలు పన్నిన ఎన్నికలలో తాను విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యేను నేనే అని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దామోదర్ రెడ్డి 2018 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికై 2018 ఎన్నికలలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేరి అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు కృషి చేయడంతో పాటు కుమ్మక్కు రాజకీయాలు చేపట్టారని అయినప్పటికీ తాను కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో పనిచేస్తూ జడ్పీటీసీ,ఎంపీటీసీ సర్పంచ్ కౌన్సిలర్ సింగిల్ విండో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ఎంతో కృషిచేసి ఎక్కడలేని విధంగా నియోజకవర్గంలో ఇద్దరు జడ్పీటీసీలను గెలిపించడం జరిగిందన్నారు. అదేవిధంగా కౌన్సిలర్లను ఎంపీపీ లను సర్పంచులను గెలిపించాలని బిజినేపల్లి ఎంపీపీ స్థానం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఛైర్మన్ పదవిని కూడా దామోదర్ రెడ్డి నిర్వాకం వల్లే తాము కోల్పోవలసి వచ్చిందని అన్నారు. మోహన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన సందర్భంలో కూడా ఆయనకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి నిలిచి ఓటమికి కృషి చేశారని తాను రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరి ఎన్నికల్లో పోటీ చేస్తే తన ఓటమికి టీఆర్ఎస్ తో జతకట్టి నేడు ఎమ్మెల్యేతో పడక ఆయన మర్యాద ఇవ్వడం లేదని వ్యక్తిగత స్వార్థంతో కొడుకును కాంగ్రెస్ పార్టీలో చేర్చి ఆయన మాత్రం టీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నారని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పిలిపించుకొని సమావేశం నిర్వహించడం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి తగదన్నారు. ఇప్పటికీ బిఆర్ఎస్ కండువాతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రేణుల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన కుటుంబం వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టమే తప్ప లాభం లేదని అన్నారు. కార్యకర్తల ఆత్మగౌరవం దెబ్బతీస్తే సహించేది లేదని వారికి అండగా నిలిచి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సంగతి తెలుస్తానని హెచ్చరించారు. మంత్రిగా ఎమ్మెల్యేగా గతంలో పనిచేసే అభివృద్ధి సంక్షేమం కోసమే పని చేశానని అన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇటీవల కార్యకర్తలను కాల్చివేస్తానంటూ చేసిన ప్రకటనపై దామోదర్ రెడ్డి ఎందుకు స్పందించలేదని తాను న్యాయ బద్ధంగా ఫిర్యాదులు చేయడంతో పాటు మేధావుల సలహాలను తీసుకుంటున్నానని త్వరలో ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ప్రభుత్వం ఆయనపై చర్యలు తీసుకోకపోతే ప్రైవేటు పిటిషన్ వేస్తానని అన్నారు అనేక సంవత్సరాలుగా పోరాడే పట్టిన తనకు ఉందని దామోదర్ రెడ్డికి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఆయన ఎజెండా ఏమిటో స్పష్టం చేయాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలను పిలిపించుకొని సమావేశం పెట్టడం తగదన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇలాంటి రాజకీయ సమావేశాలు జరుగుతున్నాయని ఇక సహించేది లేదన్నారు.తాను ఏనాడు కూడా భయపడి రాజకీయాలు చేసేది లేదని రౌడీయిజం గుండాయిజానికి నాగర్ కర్నూల్ లో నూకలు చెల్లుతాయన్నారు. ప్రత్యేక కార్యాచరణతో కార్యకర్తలను సమయుత్వం చేసి తమ సత్తా చాటుతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి,డీసీసీ సభ్యులు బాలా గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు కోటయ్య ,తాడూరు మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మయ్య,మున్సిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజీపేట పాండు ,ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు పర్వతాలు, కౌన్సిలర్లు నిజాముద్దీన్ ,సుల్తాన్ ,నాయకులు సత్యం, అహ్మద్, భీమయ్య, రాజు, చంటి, వల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

నంచర్ల గురుకులలో విద్యార్థినిలకు గజ్జి,తామర

నవతెలంగాణ -మహమ్మదాబాద్



రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో ప్రభుత్వం ఓవైపు అన్ని సౌకర్యాలు సమకూరుస్తుంటే,మండల పరిధిలోని నంచర్ల సాంఘిక సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు తామర,గజ్జి సోకి అవస్థలు 17 మంది విద్యార్థులకు చర్మవ్యాధి సోకి సంబంధిత స్టాఫ్ నర్స్ గాని ప్రిన్సిపాల్ గాని నిర్లక్ష్యం ఉంటూ వారిని పట్టించుకోకుండా వదిలేశారు. గజ్జి తామరత విద్యార్థులు వారం పది రోజుల నుంచి ఇబ్బంది పడుతుంటే స్టాఫ్ నర్స్ కు చెప్పిన నామమాత్రపు మందులు ఇచ్చి వాడండి తగ్గిపోతుంది అంటూ విద్యార్థులకు అసహించుకున్నట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పిన కూడా గోపంగా ఉంచుతున్నట్లు స్టాఫ్ నర్స్ పనితీరు నిర్లక్ష్యంగా ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు స్టాఫ్ నర్స్ చాలా ఎక్కువైన వాళ్ళు ఉన్నారు ఇంతే దానికి కంగారు ఎందుకు అని చర్మవ్యాధితో బాధపడుతున్న విద్యార్థిని తండ్రితో స్టాఫ్ నర్స్ లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు బాలిక తండ్రి తెలిపారు. గండిడ్ మండలం బల్సుర్ గొండ గ్రామానికి చెందిన' ఓ విద్యార్థి ఒళ్లంతా తామర గజ్జి తో తీవ్ర అస్వస్థకు గురికాగా శనివారం బాలిక తండ్రి వచ్చి వైద్యం కోసం తీసుకెళ్లాడు బాలిక ఒంటిపై గజ్జి పుండ్లను చూసి తల్లిదండ్రులు ఒక్కసారి అవక్కయ్యారు. గురుకులలో ఇంతటి ఆరోగ్య సమస్యలు వచ్చినా గుర్తించకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్,స్టాఫ్ నర్స్ పై సోమవారం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయనున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.... గతంలో కూడా ఓ అమ్మాయి తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు విద్యార్థి తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ప్రిన్సిపాల్, స్టాఫ్ నర్స్ వీరి నిర్లక్ష్యంతో విద్యార్థులు ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఓటు నమోదు కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీఓ



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఓటు నమోదు కేంద్రాలను వనపర్తి ఆర్డీఓ పద్మావతి ఆదివారం సందర్శించారు. స్పెషల్ కాంపెయిన్ రోజు సందర్భంగా పెబ్బేర్ చెలిమిల్ల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. బీఎల్‌వో లు అందుబాటులో ఉండి 6, 7 వార్డులోని 8 దరఖాస్తులను తీసుకోవాలని సూచనలు చేశారు. 18 సం// పూర్తి అయిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయసింహ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'జూపల్లి పరిపాలనలో అభివృద్ధి జరగలేదు '



నవతెలంగాణ- చిన్నంబావి

మండలం కేంద్రంలోని రత్నగిరి కాలనీ వాసులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అధ్వర్యంలో గులాబీ గూటికి చేరుకున్న జూపల్లి పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన వర్గీయులు అభివృద్ధి ఏమాత్రం జరగలేదని.. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో అభివృద్ధికి ఆకర్షతులై.. చిన్నంబావి మండలంలోని గ్రామం రత్నగిరి కాలనీ చెందిన జూపల్లి వర్గీయులు.. దాదాపు 30 మంది ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కొల్లాపూర్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని నమ్మి పార్టీలో చేరిన కార్యకర్తలకు స్వాగత శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి యొక్క కార్యకర్తకు ఎల్లవేళలా అండదండగా ఉంటానని తెలిపారు.అలాగే గ్రామంలో ఉన్న వివిధ సమస్యలకు సత్వర పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో చిన్నంబావి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు. శ్రీధర్ రెడ్డి గోపాల్ చిరంజీవి వెంకటస్వామి కృష్ణ బుచ్చన్న. కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

ఓటరు జాబితాను రూపొందించాలి



నవతెలంగాణ - మదనాపురం

మండలంలో సవరణలు లేని తుది ఓటరు జాబితాను రూపొందించడానికి కృషి చేయాలని తహశీల్దార్ అబ్రహాం లింకన్ తెలిపారు. మదనాపురం మండల కేంద్రంతో పాటు తిర్మలాయపల్లె, దంతనూర్, గోపన్ పేట, కొన్నూర్,దుప్పల్లి ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం బీఎల్ఓ లు నిర్వహిస్తున్న ఓటరు జాబితాను అధికారులు పరిశీలించి మాట్లాడారు.స్పెషల్ క్యాంపియన్ ద్వారా చేపడుతున్న ఓటరు జాబితాలో పోటోలు సరిగ్గా రాని వాటిని సరిచేయడం, మరో పోలింగ్ కేంద్రానికి బదిలీ,తప్పుల సవరణలను చేసుకోవడం గురించి బిఎల్ఓలు ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు.18నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల ఓటర్ల జాబితా వివరాలని అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రం పరిధిలో జాబితా నుండి తప్పిపోయిన ఓటర్లను గుర్తించి తిరిగి నమోదు చేసేలా చూడాలని వెల్లడించారు.మండలములో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని,లేని యెడల స్థానిక బిఎల్ఓ ల దగ్గర తమ పేర్లను నమోదు చేసుకొని, ఓటు హక్కును కల్పించుకోవాలని సూచించారు.స్పెషల్ క్యాంపెయిన్ లో బాగంగా శనివారం నాడు 46దరఖాస్తులు రాగా ఆదివారం రోజు 69, మొత్తం 115 వచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర రెడ్డి,ఆర్ ఐ భాస్కర్ రెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ కావలి శ్రీనివాసులు,బిఎల్ఓ లు పాల్గొన్నారు.

వివాహా వేడుకల్లో ఎమ్మెల్యే



నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన సోమేశ్వరమ్మ మాణిక్యం రెడ్డి వారి ఆహ్వానం మేరకు కుమార్తె రూప శ్రావణి కు పేందర్ రెడ్డిల వివాహానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు వీరి వెంట. ఎంపిటిసి భాస్కర్ రెడ్డి , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, నాయకులు కర్ణాకర్ రెడ్డి, యాదవ స్వామి తదితరులు ఉన్నారు



చిన్నంబావి : వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన చిన్నంబావి మండల జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకట్రామ్మ చిన్నారెడ్డి కుమార్తె వివాహానికి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు కొల్లాపూర్ తాలూకా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎంపీపీ సోమేశ్వరమ్మ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జ ఈదన్న యాదవ్ ఇంద్రసేనారెడ్డి, కొప్పునూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు హజరైయ్యారు. అదేవిధంగా గ్రామ సర్పంచి నంది కౌసల్య రాజేశ్వర్ రెడ్డి గ్రామ ఎంపీటీసీ తగరం లక్ష్మి కురుమయ్య ,గ్రామ ఉప సర్పంచ్ ఆనంద్ యాదవ్, గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్ యాదవ్, వార్డ్ మెంబర్ తగరం నరసింహ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వెంకటస్వామి, నాగరాజు గోపాల్ తగరం గోపాలకృష్ణ రామచందర్ టర్పీ కురుమయ్య, వెంకటస్వామి, పెద్దమర్ శేషు, తిరుపతయ్య ఉన్నారు.

బాధితులను నాయకుల పరామర్శ

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన చిన్న పెంటన్న,కుక్కల రాములు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఆ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు శాంతమూర్తి తెలిపారు.ఆదివారం నాయకులతో కలిసి బాధితుల ఇండ్ల దగ్గరికి వెళ్ళి పరామర్శించారు.వైద్య ఖర్చుల కోసం మండల నాయకులు కరగడ్ల మల్లేష్ చొరవ చూపించి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు శాంతమూర్తి వెల్లడించారు. పరామర్శించిన వారిలో నాయకులు బోయిని శ్రీను,బోయినీ వెంకటన్న, మక్బుల్,రాజు, యాదయ్య,రమేష్, నరసింహులు ఉన్నారు.

ఓటరు నమోదు దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి : కలెక్టర్



వనపర్తి : ఓటరు నమోదుకు వచ్చే దరఖాస్తులకు క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ఓటరు నమోదుకు జిల్లాలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా కలెక్టర్ ఆదివారం దొంతికుంట తాండా, సోలిపూర్ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అందులో ఫారం, 6 ఎన్ని ఫారం 7,8 ఎన్ని వచ్చాయని బీఎల్ఓ ను వివరాలు అడిగారు. వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలనీ ఆదేశించారు. అక్టోబర్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు దాటిన యువత సెప్టెంబర్, 19 వరకు ఆన్లైన్ ద్వారా కానీ ఆఫ్ లైన్ ద్వారా కానీ తమ పేరు ను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్
- ప్రజా సంఘాల నాయకులు
- సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాపిత క్యాంపెయిన్



నవతెలంగాణ చిన్నంబావి

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి మండల కేంద్రంలో ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కుదింపునకు వ్యతిరేకంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు నిరసన కార్యక్రమాల్లో వందలాది మంది ప్రజలు పాల్గొనాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ పిలుపునిచ్చారు. దేశంలో రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు హద్దులు అదుపు లేకుండా పెరుగుతున్నాయి బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి పప్పుల ధరలు కొండెక్కాయయన్నారు. కూరగాయలు నూనెల ధరలు ఆకాశాలు అంటుతున్నాయన్నారు. ఈ రకంగా కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచడం మూలంగా ప్రజలకు గగ్గోలు పెడుతున్నారు. దేశంలో కోట్లాదిమంది ప్రజలు పేదరికంతో మగ్గుతున్నారు వీరిపై పన్నుల భారం పెంచి దారిద్రంలోకి నేడుతున్నారు నిత్యవసర సరుకుల ధరలు 2014లో ఉన్న ధరలను పరిశీలిస్తే నేడు 50 శాతం నుండి 200 శాతానికి సరుకుల ధరలు పెరిగాయి కాబట్టి కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలన్నారు. అదేవిధంగా అధిక ధరలను అరికట్టాలి నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటువరాన్ని ఆపాలన్నారు. అదేవిధంగా దేశంలో ఉద్యోగ భద్రత కు ప్రమాదం ఏర్పడినటువంటి విధానాలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వము సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న వాగ్దానాన్ని అమలు చేయాలని పేదలపై పెంచే భారాన్ని తగ్గించి ధనవంతుల ఆస్తులపై పన్నులు విధింపు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తుమన్నామని చిన్నంబావి మండల కమిటీ సమావేశం సందర్భంగా జబ్బార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం ఆంజనేయులు, చిన్నంబావి మండల కార్యదర్శి కే రాజేందర్ గౌడ, కమిటీ సభ్యులు దర్గా స్వామి ,ఎం వెంకటేష్ ,బి శివుడు , చిన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఉద్యోగాల కల్పన కోసం 2023 సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాపిత క్యాంపెయిన్ నిర్వహించాలని కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా వనపర్తి జిల్లా గాంధీనగర్ కర్రెమ్మగుడి, వార్డులో, లక్ష్మీనరసింహ కాలనీ 9వ వార్డులో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల మాట్లాడుతూ కూరగాయల ధరలు విపరీతంగా ఊహించని రీతిలో పెరిగాయి. నిత్యవసరాలు పప్పులు చక్కెర పాలు ఉప్పు అల్లం పచ్చిమిర్చి బంగాళదుంప



బియ్యం గోధుమలు వంటి పదార్థాలు ధరలు కొన్ని నెలలుగా పెరుగుతున్నాయి. డీజిల్ పెట్రోల్ అంతర్జాతీయంగా చమురు ధరలు నిలకడగా ఉన్నప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పేదలపై పన్నులు విధించడం ధనికులకు సబ్సిడీ ఇవ్వడం కేంద్ర బీజేపీ విధానం. ఈ ప్రభుత్వం 13 సార్లు గ్యాస్ రేట్లు పెంచడం జరిగిందన్నారు. వంట గ్యాస్ ఎల్ పిజి గ్యాస్ సిలిండర్ ధరను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజల జీవనంపై మోడీ ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసింది. ద్రవ్యోల్బణం వినియోగదారుల ధరల సూచి గరిష్ట సాయికి చేరింది. నిరుద్యోగం ప్రతిఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని హామీ ఇచ్చి బిజెపి అధికారంలోకి వచ్చింది. 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయాలి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నయా ఉదారవాద ఆర్థిక విధానాలను దూకుడుగా అమలు చేయడం వల్ల అధిక ధరలు నిరుద్యోగం పెరుగుతున్నాయి పలు అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామల శాంతమ్మ ఉమా రంజబి ,కష్టమ్మ ,శేషమ్మ వెంకటమ్మ,ఎల్సమ్మ, బలకిష్టమ్మ, తదితరులు రెండు వార్డుల మహిళలు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో రాజకీయాలు రసవత్తరం

- వారానికో సర్వేలు..
- నాయకులను కాదు ప్రజలను ప్రభావితం చేసే అభ్యర్థులు ఏరి ?
- ప్రజాబలం మరిచి టికెట్లు ఇస్తే... ఓటమి తప్పదు









నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జిల్లాలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ముఖ్యంగా అభ్యర్థుల ఎంపికలో రాజకీయ పార్టీలు తలమునకలు అయ్యాయి. వారానికో సర్వే వెలువడుతోంది. ఆశావాహులకు ప్రజలలో ఉన్న పట్టును పార్టీల అదిష్టానానికి చెబుతున్నారు. అయినా...పార్టీ ఏదైనా అదిష్టానం మాత్రం మెండింగా వ్యవహరిస్తోందని నియోజకవర్గ ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నాగర్ కర్నూల్, కల్వకుర్తి నియోజకవర్గం నుంచి అధికార ప్రతిపక్ష పార్టీలో పోటీ అనూహ్యంగా పెరుగుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన వంశీచందర్‌రెడ్డి మరోసారి పోటీలో ఉంటానని చెబుతున్నారు. ఈయనకు ఈ నియోజకవర్గంలో ఏమాత్రం ప్రజాపునాది లేదు. ఓడిపోయిన తర్వాత ఐదేళ్లుగా ప్రజల మొఖం చూడని వంశీకి టికెట్ ఇస్తే.. ఓడిపోయే అవకాశాలున్నాయని నియోజవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదే నియోజకవర్గం నుంచి ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కల్వకుర్తి నుంచి పోటీ పడుతున్నారు. రెండేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి రూపకల్పనలో ఆయన కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. ఇప్పటికే అభివృద్ధి పనులు చేస్తూ ఆయన అమలు చేస్తు..ప్రజల మన్ననలను పొందుతున్నారు.అదిష్టానం ఆలోచించి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అవకాశం కల్పిస్తే..విజయం తథ్యమని కార్యకర్తలు ప్రజలు భావిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సైతం తన ఉనికిని కోల్పోయారు. ఇతని స్థానంలో కసిరెడ్డి నారాయణరెడ్డికి అవకాశమిస్తే గెలుపు అతిసునాయసంగా ఉంటుందని పలువురు అంటున్నారు. మరో వ్యక్తి జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీసింగ్ ఠాగూరు సైతం పోటీ పడుతున్నారు. ఇతనికి అవకాశం ఇచ్చినా గెలుపు ఖాయమని తెలుస్తోంది. అయితే గెలుపు గుర్రాలను గాకుండా అదిష్టానం మెరకు కల్వకుర్తి సీటును కోల్పోయే అవకాశాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

హామీలను అమలు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ- పాన్‌గల్



34 రోజులు సమ్మె నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను ప్రభుత్వం విరమింప చేస్తూ, న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేస్తామని హామీలను అమలు చేయాలని సీఐ టి యు జిల్లా అధ్యక్షులు మండ్లరాజు . సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బాల్య నాయక్ అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ పాన్గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.సీఐటీయూ మండల కన్వీనర్ సూర్యవంశం రాము అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్లరాజు . సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బాల్య నాయక్‌లు మాట్లాడుతూ 34 రోజులు సమ్మె నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను ప్రభుత్వం విరమింప చేస్తూ, న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి నెల రోజులు గడుస్తున్నా, ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం. కాలయాపన చేస్తూ. సమయాన్ని గడుపుతుంది తప్ప సమస్యల పరిష్కారం కోసం, స్పందించకపోవడం సరైనది కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53000 మంది కార్మికులు పనిచేస్తున్నారని, గ్రామపంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేయాలని. వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 51 సవరించాలని. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరీలన్నిటిని యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధినిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరియారాన్ని ప్రభుత్వం ఇవ్వాలని. దీని అమలు పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదగిరి,సుగ్రీవుడు, చంద్రశేఖర్ ,బాలస్వామి, వెంకటయ్య, తిరుపతయ్య ,బాలకృష్ణ ,కురుమయ్య, చందు ,ఎల్లయ్య గోపాల్, మదిలేటి, బాలకృష్ణ, గోవింద్, లాల్య, శాంతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో సబ్ స్టేషన్



నవ తెలంగాణ - రేవల్లి

రేవల్లి మండల కేంద్రంలో రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా మండలంలో 11 కేవీ ఫీడర్లు ఆటోమేటిగా అకస్మాత్తుగా ఆగిపోయాయి, రాత్రి వర్షం సమయంలో 11:30 నిమిషాలకు విద్యుత్ కరెంట్ పోవడం జరిగింది. దీన్ని పట్టించుకునే నాధుడే లేరు. మండలంలో నివాసం ఉంటున్న (ఏఈ) శ్రీశైలం కి ఫోన్ చేయగా, ఏఈ హుటాహుటిగా వర్షంలోనీ సబ్ స్టేషన్ కు చేరుకొని తగిన చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుదించడం జరిగింది. మూడు గంటల 30 నిమిషాలకు 11 కేవీ " రేవల్లి అగ్రికల్చర్ మరియు నాగపూర్ లెవల్ కేవీ అగ్రికల్చర్ " ఫీడర్లకు విద్యుత్ సరఫరా భారీ వర్షం కారణంగా ఆగిపోయాయి. ఇటి విషయంలో ఏఈ శ్రీశైలం ఉదయం 6 గంటల సమయం లో విద్యుత్ లైన్ లను పర్యవేక్షించి సుమారు రెండు మూడు గంటల వ్యవధిలో ఇట్టి విద్యుత్ లైనులకు కావలసిన విద్యుత్ సామాగ్రిని సమకూర్చి మరల విద్యుత్ పునరుద్ధంచడం జరిగింది. రైతులు ఏఈ గారికి కృతజ్ఞతలు తెలిపారు. రేవల్లి 11 కేవీ ఫీడర్లు విద్యుత్ పునరుద్దించడంలో భాగంగా రెండు గంటల వ్యవధిలో తిరిగినటువంటి పసుల సాయికుమార్ ఆర్టిజన్ మరియు నాగపూర్ 11 కేవీ ఫీడర్లు విద్యుత్తును పునర్దించడం వంటి షౌకత్ పాషాను మరియు సహకరించిన తలుపునూరు జలీల్, రేవల్లి లక్ష్మయ్యను, ఆయా గ్రామ ప్రజలు కురిసిన భారీ వర్షం లో పనిచేసినందుకు హర్షద్వానాలు వ్యక్తం చేశారు. ఇందులో అసలు విషయం ఏమిటంటే కింది స్థాయి పార్టీ జనులు పనిచేస్తున్న వారిపై ఉన్నటువంటి లైన్మెన్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు ఫోర్ మెన్ లేకపోవడం గమనార్హం. దీనిపై సెక్షన్ ఏఈ గారి పైన ఉన్నటువంటి ఏ విధంగా స్పందిస్తారో చూస్తారో వేచి చూడాలి.



కాంగ్రెస్ టికెట్‌కు దరఖాస్తులు



ఆత్మకూర్ : మక్తల్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నుండి పార్టీ అధిష్టానం మేరకు ఎమ్మెల్యేకు పోటీ చేసే పలువురు కాంగ్రెస్ నాయకులకు అభ్యర్థులుగా దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో మక్తల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ప్రధానంగా వాకిటి శ్రీహరి, కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ,నాగరాజు గౌడ్ ,పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి. వాకిటి శ్రీహరి.,లిలి ఇతను మక్తల్ పట్టడానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇతను సర్పంచ్ మరియు ఎంపీపీ ,జడ్పిటిసి ఫ్లో లీడర్ గా ప్రజాప్రతినిధుల పదవులను నిర్వహించారు, అలాగే మక్తల్ మండల పరిధిలోని గ్రామాలలో ప్రజలకు సుపరిచితులు, నియోజకవర్గంలోని ఊట్కూర్,మాగనూరు ,కృష్ణ ఈ మండలాలలో ఎక్కువగా ప్రజా సంబంధాలు కలవు. అమరచింత నియోజకవర్గం రద్దు కావడంతో ఆ నియోజకవర్గంలో కొత్తగా కలిసిన మండలాలు నర్వ, అమర చింత ,ఆత్మకూరు, మండలాలలో ఈ మండల ప్రజలకు ఇతను కొత్త పరిచయం. కే ప్రశాంత్ కుమార్‌లి రెడ్డి.ఇతను స్థలం మరికల్ మండలం తీలేరు గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కె వీరారెడ్డి కుమారుడు, వీరారెడ్డి స్వర్గస్తులైనారు. గతంలో అమర చింత నియోజకవర్గం నుంచి రెండు పర్యాలు ఎమ్మెల్యేగా వీరారెడ్డి గెలిచి పరిపాలన కొనసాగించాడు.ప్రస్తుతం అమరచింత నియోజకవర్గం రద్దయినది, కనుమరుగయినది ప్రస్తుతం నియోజకవర్గంలోని మండలాల్లో అయిన ఆత్మకుర్ అమర చింత, నర్వ ,మక్తల్ నియోజకవర్గంలో కలిసినాయి. అయితే గతంలో ఈ మండలాల్లో వీరారెడ్డికి ప్రజాభిమానులు ఎక్కువగా ఉన్నారు.దానితో ఆయన కుమారుడు కె ప్రశాంత రెడ్డిని ఆయన అభిమానులు రంగంలోకి తీసుకువచ్చారు. మక్తల్ ,మాగనూరు, ఉట్కూర్, కృష్ణ, ఈయనకు కొత్త పరిచయం, ఎందుకంటే గతంలో నియోజకవర్గంలో రద్దు కావడంతో ఈ మండలాలు లేవు కనుక మక్తల్, మాగనూరు ,కృష్ణ, ఉట్కూర్ మండలాలకు కొత్త పరిచయం.ఈయన కూడా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. నాగరాజు గౌడ్., ఇతని సొంతం అమర చింత పట్టణానికి చెందిన రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు ఇటీవల గత కొంతకాలం నుండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇతను కూడా కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా దరఖాస్తు చేసుకోవడం జరిగింది.పోలీస్ చంద్రశేఖర్., ఇతను నర్వ మండలం పెద్ద కడుమూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ,ఇతరు ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ వివిధ కార్యక్రమాలలో పాల్గొని పార్టీ కోసం కృషి చేస్తున్నారు ,ఇతను కూడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

విశ్వజనీనతజి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

నూతన సచివాలయ ద్వారాలు సర్వమత ఐక్యతా రాగాలు
సర్వహిత సమ్మతమే సర్వ మతాల సారం
రాజ్యాధికార చట్రంలో ఇరుక్కున్న విద్వేషాలు
మనసుల్ని తొలిచే మానవ వికారాలు
మఠాధిపతులు పీఠాధి పతుల
సర్వోన్నత మానవీయ ఉద్బోధలు
సాకారమై సాక్షీ భూతమైన దైవాంశ కేంద్రాలు
ఎవరూహించని అత్యద్భుత ఆలోచనామృతం
రాజ్యపాలనలో వికసించే మనో నైర్మల్యం
తరాల అంతరాలు పూడ్చని
మత కాలుష్య దావానాలం
సామరస్య ప్రభోధంలో నిత్యం వెలిగే
దివ్య దీపాలు
" సర్వమానవాళి ఒకే జాతి సంతతిలి "
ప్రతినిత్యం అందరిలో కల్పించే
జ్ఞానోదయం
రాజకీయంలో రాణించిన సఫల ఉదాత్త ఆధ్యాత్మికత
రాజ్యపాలన యంత్రాంగంలో ప్రత్యక్షమైన
ఏకీకృత విశ్వజనీనత
(సచివాలయంలో సర్వమతాల ప్రార్థనాలయాల ఆవిష్కరణ నేపథ్యం)

- కే.లక్ష్మణ్ గౌడ్
లుంబిని, 9704930509
మహబూబ్ నగర్

నవతెలంగాణ 3
నాగర్ కర్నూల్
సోమవారం 04 సెప్టెంబర్ 2023 -www.navatelangana.com

చినుకు పడితే చాలు... కరెంటు కట్టు

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రానికి అమ్లెట్ గ్రామమైన బాచారం గ్రామంలో చినుకుపర్తి చాలు కరెంటు కట్ అవుతుందని, కరెంటు పోవడంతో ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవుతునామని గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అమ్లెట్ గ్రామం అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉంటుందని గ్రామంలో సీసీ రోడ్లు కూడా తక్కువగా ఉన్నాయన్నారు. రాత్రి వేళలో చినుకు పడితే చాలు కరెంటు కట్టుకోవడంతో గ్రామంలోని ప్రజలు బైరు భూమికి వెళ్లాలన్నా, దుకాణాలకు వెళ్లాలన్న బురద, గుంతలు ఉండడం వల్ల ముసలి వాళ్ల పిల్లలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని పలుమార్లు గాయాలకు గురి అయ్యారనీ గ్రామస్తులు తెలిపారు. కరెంటు పోయినప్పుడు విద్యుత్ అధికారులకు ఫోన్లు చేస్తే పైనుంచి కరెంటు లేదని సమాధానం చెప్పడం తప్ప ఎందువల్ల కరెంటు కట్ అవుతుందో చూసి సరిచేయడం లేదని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత గ్రామపంచాయతీ, అధికారులు, నాయకులు పట్టించుకుని విద్యుత్ కోత లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

లోతట్టు ప్రాంతాలలో మున్సిపల్ చైర్మన్ పర్యటన

నవతెలంగాణ-కల్వకుర్తి

నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి కల్వకుర్తి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్యం ఆదివారం సాయంత్రం లోతట్టు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికలు రోడ్డులో ఉన్న కల్వర్టు వద్ద డ్రైనేజీ వాటర్‌తో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గత కొంతకాలంగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. కల్వర్టును పరిశీలించిన ఆయన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పలుచోట్ల సహాయక చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల ప్రజల సమస్యలు



పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

పథకాలు అధికార కార్యకర్తల కేనా..?

- పేరుకే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు
- ఏ పథకమైనా ఎమ్మెల్యే టిక్ చేయాల్సిందే..
- ట్రాక్టర్ లోన్ దళిత బంధు, బీసీ బంధులో ఏకపక్షం
- గృహలక్ష్మి రుణమాఫీ ఏ పాటిదో..?

నవతెలంగాణ-బల్మూరు

'ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ.. అనే నానుడి నుంచి నేడు అధికార పార్టీ తీసుకొస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు కేవలం మా పార్టీ వారికి మాత్రమే అనే స్థాయికి చేరాయనిపిస్తుంది. గ్రామీణ, మండల స్థాయి ప్రాంతాలలో చూసినట్లయితే ఈధోరణీ స్పష్టంగా కనిపిస్తుందని చెప్పవచ్చు. 'ఓ అవ్వ.. ఓ తాత మా పార్టీకి ఓటు వయకపోతే.. నీ పెన్షన్ కట్ అయితది అని బెదిరించుకునే స్థితి పైనుంచి కింది దాకా దాపురించిందని



తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ పథకమైన అధికార పార్టీల వారికి కాక ఇతరులకు ఏదైనా పథకం వర్తించిందా అని నేడు గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీల యువకులు అధికార పార్టీ వారిని సవాలు చేస్తున్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులలో ప్రశ్నిస్తున్నారు. ఈ కోణంలో నవతెలంగాణ తెలంగాణ కథనం. పథకాలన్నీ అధికార పార్టీ కార్యకర్తలకేనా ఇతరులకు ఇవ్వరా అంటూ మండలంలోని ఆయా గ్రామాల ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు, యువకులు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీలో సైతం నిరుపేదలు పథకానికి అర్హులైన వారు ఉన్నారని ఆయన వారిని గుర్తించి పథకాలు ఎందుకు ఇవ్వరని.. ముందున్న లీడర్లు, నాయకులు మాత్రమే అన్ని విధాలుగా ఆర్థిక స్తోమత ఉండి కూడా పథకాలు అందుకోవడానికి ఎగబడుతున్నారు. ఎందుకు అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం పేరుకే ప్రజల పేరుతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఆచరణలో మాత్రం పార్టీల కార్యకర్తలకు, నాయకులకు మాత్రమే అందుతున్నాయని విమర్శిస్తున్నారు. అధికార పార్టీలో ఉన్నవారు మాత్రమే ఓట్లు వేశారా తాము వేయలేదా అంటూ ఆయా గ్రామాలలోని యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఆయా మండలాలతో పాటు బల్మూరు మండలంలో ప్రత్యేకంగా పథకాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం స్వయంగా అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాత్రమే చూస్తారని ప్రతిపక్ష పార్టీల నాయకులు, ఆయా గ్రామాల యువకులు ఆరోపిస్తున్నారు. ఈ పథకమైన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారున్ని తమ పార్టీ వాడా కాదా అని చూసి ఎవరికి పెన్షన్ లేదా పథకం మంజూరి చేయాలో ఎమ్మెల్యే టిక్ చేస్తాడని చర్చలు వినిపిస్తున్నాయి. మండలంలోని ఆయా గ్రామాలలో ప్రధాన కార్యకర్తలు, సర్పంచులు చెప్పిందే తుది నిర్ణయంగా ఎమ్మెల్యే భావిస్తారని లబ్ధిదారులను ఎంపిక చేస్తారని చర్చించుకుంటున్నారు. పథకాలకు సంబంధించిన మార్గ నిర్దేశకాలను ఆచరణలో పెట్టారని విమర్శిస్తున్నారు. గతంలో పూర్తి సబ్సిడీతో ట్రాక్టర్లు మంజూరు అయినప్పటికీ



ట్రాక్టర్ల మంజూరులో కూడా అర్హులైన వారికి రాలేదని తమ కార్యకర్తలకు మాత్రమే ఎమ్మెల్యే ఇచ్చుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా దళిత బంధు, బీసీ బంధు పథకాల లబ్ధిదారుల ఎంపికలో కూడా అర్హులైన వారికి రాలేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. పథకాల ఎంపికలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇటీవల మండలంలో 2000కు పైచిలుకు గృహలక్ష్మి ఇండ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారని అధికారులు తెలుపుతున్నారు. గృహలక్ష్మి నిర్మాణం లబ్ధిదారుల ఎంపికలో కూడా తమకు అనుకూలమైన వారికే ఇండ్లు వచ్చేలా చూసేందుకు ఇప్పటి నుండే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. గృహలక్ష్మి ఇళ్ల నిర్మాణం మంజూరు, రుణమాఫీ ఏ పాటిదో అంటూ రైతులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ వారికే పథకాలు అనే పేరును తుడిచేసి అర్హులైన వారికి పథకాలు అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బీఆర్ఎస్‌కు తీరని లోటు



వంగూరు : మండలం ఎల్లమ్మ రంగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రాగిపాని కృష్ణయ్య మృతి చెందిన విషయం తెలుసుకునీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, గువ్వల బాలరాజు కృష్ణయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామని భరోసా కల్పించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమనిషి పార్టీకి చేదోడు వాదోడుగా ఉండి సలహాలు సూచనలు ఇచ్చేవారని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఝాన్సీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు గణేష్ రావు, వైస్ ఎంపీపీ సంధ్యారాణి, కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి, సింగిల్ ఇండో డైరెక్టర్ ఆనంద్‌రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీపతిరావు, చంద్రమౌళి, చింత ఆంజనేయులు ఉన్నారు .

సీసీ రోడ్లు ప్రారంభం



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో ఎంపీపీ విధుల నుంచి రూ.15లక్షలతో నూతన సీసీ రోడ్ల నిర్మాణపు పనులు గ్రామంలోని వివిధ వార్డులలో ఆదివారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, సర్పంచ్దేవరపాగ రాధా బాలస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని సీసీ రోడ్లు లేకపోవడం వల్ల వర్షాకాలంలో నీరునిలిచి అపరిశుభ్రమవుతున్నాయన్నారు. గుంతల్లో నీళ్ల నిలవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడమేకాక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకే ఎంపీపీ నిధుల నుండి సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవి కుమార్, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ జి.పర్వతాలు, ముచ్చబోతు శంకర్, గ్రామ పెద్దలు పి.భీంరెడ్డి, గ్రామ యువకులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను రాజకీయంగా మోసం చేస్తున్నరు...




వెల్దండ : ముదిరాజ్ కులస్తులను రాజకీయ పార్టీల నాయకులు, గత పాలకులు మోసం చేస్తున్నారని వెల్దండ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో ముదిరాజ్ కులస్తుల అధిక సంఖ్యలో ఉన్నారని, ఎన్నికలలో ముదిరాజ్ కులస్తులను ఓటు బ్యాంక్‌గానే వాడుకుంటున్నారన్నారు. రాజకీయంగా సామాజికంగా, ఆర్థికంగా ఏ పార్టీ ప్రోత్సహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్ కులస్తులను మోసం చేస్తున్న పార్టీలకు, నాయకులకు వచ్చే శాసనసభ ఎన్నికలలో గుణపాఠం చెబుతామన్నారు. ముదిరాజ్ కులస్తులకు అండగా వుండే పార్టీలకు, నాయకులను మద్దతు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు కృష్ణ, లింగం, యువజన విభాగం అధ్యక్షుడు బొక్కల శ్రీను, నాయకులు ఎర్ర శ్రీను, శ్రీశైలం , శేఖర్ , మల్లేష్, రమేష్ గోపాల్, శేఖర్, శ్రీను, బోల్లంపల్లి, శ్యామ్, రామ , కృష్ణ, శంకర్ , శ్రీను, తదితరులు పాల్గొన్నారు .

దేవాలయ ముఖ ద్వారం నిర్మాణానికి భూమి పూజ..



వెల్దండ : మండల కేంద్రంలోని రాచూరు రోడ్డు మార్గంలో యెన్నం ఆస్పత్రి అధ్వర్యంలో మల్లయ్య దేవాలయ ముఖ ద్వారా నిర్మాణానికి నిర్మాణ దాత డాక్టర్ హరికంత్ రెడ్డి తండ్రి యెన్నం అంజన్ రెడ్డి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్‌లతో కలసి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ముఖ ద్వారం నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, నిర్వాహకులు అమర్నాథ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, కొండల్ యాదవ్, సాయిలు, మల్లయ్య, జంగయ్య, తిరుపతి, శేఖర్, అలీ, నిరంజన్, రవీందర్ యాదవ్, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

అనాధాశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని ఎత్తం గ్రామానికి చెందిన ఎండి.పాషా ఆధ్వర్యంలో ఓ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన నాయకుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా అనాధశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. జనసేన ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకు వెళ్తామని వారు తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ-కల్వకుర్తి

గత ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన సీపీఐ(ఎం) జిల్లా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆయన మండిపడ్డారు. పేద ప్రజలపై పన్నుల భారం వేసి ప్రజా ధనం మొత్తం కార్పోరేట్ శక్తులకు దారా దత్తం చేస్తున్నారని న్నారు. 2014 ఎన్నికల సమయంలో బీజేపీ నాయకులు అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన అనేక వాగ్దానాలను పక్కనపెట్టి ప్రజలను మభ్య





పెట్టేందుకు మరోసారి ప్రయత్నిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వి.పర్వతాలు, జిల్లా కమిటీ సభ్యులు గీత, దేశ్య నాయక్, ఆంజనేయులు, బాల్‌రెడ్డి, శ్రీను, నరసింహ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ డెస్క్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేశాయని, వాటిపై ప్రజా ఉద్యమాలు నిర్వహించి వెనక్కి కొడతామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దేశిటిక్యల గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆంజనేయులు, బచ్చలు, రాములు, కుర్మయ్య, మషన్న, దాసు, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి మొదటి పంపు డ్రై రన్ విజయవంతం

కొల్లాపూర్ : పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మొదటి లిఫ్టు వద్ద ఇరిగేషన్ అధికారులు ఆదివారం సర్జికల్ మోటార్లకు ప్యానెల్ బోర్డుకు పూజలు నిర్వహించి మొదటి మోటార్‌ను ఇరిగేషన్ కార్యదర్శి రంజిత్ కుమార్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ మొదటి మోటార్ విజయవంతంగా రన్ అవుతుందన్నారు. ఉత్తర తెలంగాణకు కాలేశ్వరం ఎలాగైతే ఉందో దక్షిణ తెలంగాణకు పాలమూరు-రంగారెడ్డి ఈ ప్రాంతానికి లైఫ్ లైన్‌గా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 7.3 టీఎంసీలు త్రాగునీరు తీసుకొని మూడు లక్షల ఎకరాలకు ఇరిగేషన్ కింద సాగునీరు అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు కేసులతో లేట్ అయిందన్నారు. సర్ ప్లస్ కింద మనము వాటర్ వాడడానికి రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేవని అన్ని క్లియర్‌గా ఉన్నాయన్నారు. సీఎం ఆదేశాలతో నీరు నింపేందుకు స్టేజీల వారీగా 15వ తేదీన స్టార్ట్ చేస్తామని ఏదులలో 25 రోజుల్లో 8 రోజుల పాటు డ్రై రన్‌కు చార్జింగ్ చేస్తామని 40 లేదా 45 రోజులలో





కరివేనలో డ్రై రన్ చేసి వాటర్ నింపేందుకు స్టేజిలవారగా పనులు చేపడతామన్నారు. కరివేన కింద 3.6 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ ద్వారా నీరు అందిస్తామని, ఫ్లోరైడ్ 1200 గ్రామాలకు త్రాగునీరు అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్టును అధికారులు రాత్రి పగలు పనిచేశారన్నారు. ఈ ప్రాజెక్టులను వెంట ఉంటూ పనులు వేగవంతంగా చేయించిన ప్రాజెక్టుల సలహాదారు పెంటారెడ్డిని ఆయన అభినందించారు. ఈ ప్రాజెక్టులోని మోటర్లు బీహెచ్‌ఈఎల్ ఇంజనీర్స్ చూసుకుంటున్నారని తెలిపారు. నార్లాపూర్, ఏదుల, కరివేన ఎత్తిపోతల పథకంలో 901 మొత్తం 29 మోటర్లు ఉన్నాయని, వీటికి విద్యుత్తు 145 మెగావాట్ల విద్యుత్ అవసరమన్నారు. ఒక్క పంపుకు 2000 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.అంబేద్కర్, డీఎస్సీ మురళీధర్‌రావు, ప్రాజెక్టుల సలహాదారు పెంటారెడ్డి, ఈఈ శ్రీనివాస్ రెడ్డి తో పాటు ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు వేశారు.. బ్రిడ్జి వేయడం మరిచారు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్ద కార్పాముల నుండి చిన్న కొత్తపల్లి వరకు గత కొన్ని ఏళ్ల క్రితం బీటీ రోడ్డు వేశారు. కానీ మార్గమధ్యంలో ఉన్న కాలువ పై బ్రిడ్జి నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు మర్చిపోయారు. బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడం వల్ల రోజు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులకు కూలీలకు అలాగే ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు వచ్చే భక్తులకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదని సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మెరుగు రాజు, ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా వానాకాలం వర్షాలు వచ్చినప్పుడు కానీ, ఈ కాలువలో ఎప్పుడూ కేఎల్ఐ కాలువ నీరు పారుతూ ఉంటుందని, అందువల్ల వాహనపుదారులకు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని వారంటున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సర్పంచులకు, సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు తెలిపిన లాభం లేక పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి కాలువ పై బ్రిడ్జిని నిర్మించాలని వారు కోరుతున్నారు.

నేటి నుంచి శ్రీ గెల్వ లాంబ మాత బ్రహ్మోత్సవాలు

వంగూరు : ఈనెల 4 నుంచి శ్రీ గేల్వ లాంబ మాత బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా ఆఅయన మాట్లాడుతూ నగర్ బోనాలు, వైశ్యుల బోనాలు, బండ్లు తిరుగుతాయని తెలిపారు. 5న మంగళ వారం బోయ, రెడ్డి పద్మశాలి, గౌడ్స్, యాదవుల బోనాలు, ఇతర గ్రామస్తుల బండ్లు, సాయంత్రం డీజే ఆధ్వర్యంలో ఫోక్ సింగర్ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలతో జానపదం ఆటపాటలతో ప్రత్యేక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. 6న బుధవారం తెలుగువారి బోనాలు, బండ్లు, రాత్రికి బతుకమ్మలు, కోలాటాలు, భజన, పోటీ కార్యక్రమాలు, ఉపన్యాసాలు, 7న గురువారం తెల్లవారు జామున రథోత్సవం రాత్రికి శ్రీకృష్ణ జననం, డోలా రోహణం, రాత్రికి బతుకమ్మ కోలాటాలు, భజన పోటీ కార్యక్రమాలు, 8న శుక్రవారం సాయంకాలం యాద వులచ్చే ఉట్లు కొట్టబడునని తెలిపారు. కావున భక్తులు అంద రూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉత్సవాల కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి, పోలీస్ బంధవస్తు ఉత్సవాలకు నాగర్‌కర్నూల్, హైదరాబాద్, అచ్చంపేట, కల్వకుర్తి డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపిస్తారన్నారు.





కాంగ్రెస్‌లో వందమంది చేరిక



బల్మూరు : మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో 100 మంది కాంగ్రెస్ లో చేరినట్లు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ఆదివారం పోలేపల్లి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు స్వాగతం పలుకుతూ స్థానిక నాయకుడు వంశీకృష్ణ అంటూ నినదించారు. పార్టీలో చేరిన వారు వచ్చే ఎన్నికల్లో మన ప్రాంత స్థానిక నాయకుడు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ , అడ్వకేట్ రాజేందర్, ఉపాధ్యక్షుడు మైసన్న, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, నాయకులు దశరథం, మహేష్, వెంకటేష్, శేఖర్, వెళ్ళ స్వామి, పరమేష్, బాల్ దాస్, శ్రీరామ్, మల్లేష్, రమేష్, నరేష్, ఉల్లిగయ్య, బాలీశ్వర్, యోగేష్, శివ, వెంకటేష్, కాశి అన్న, సునీల్, సత్యనారి, తిరుపతి, చందు, యాదగిరి, సందీప్, ఆంజనేయులు, లింగస్వామి, బంగారయ్య రామస్వామి, లింగమయ్య, వెంకటయ్య, గోరేటి లక్ష్మయ్య, కాశీం పాల్గొన్నారు.

ఈ నెల 19 నుంచి గిరిజన సంఘం జాతీయ మహాసభలు

కొల్లాపూర్ : జాతీయ మహాసభకు తెలంగాణ గిరిజన సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ జాతీయ మహాసభకు ప్రతినిధిగా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్రం నుంచి మొత్తం 42మంది జాతీయ మహాసభలకు ఎంపిక య్యారని తెలిపారు. ఆదివాసి అధికార్ రాష్ట్రయ మంచ్, జాతీయ నాలుగో మహాసభలు తమిళనాడు రాష్ట్రంలో నమ్మక్కల్ జిల్లాలో ఈ నెల 19, 20, 21న జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలను గిరిజన మేధావులు, ప్రజాప్రతినిధులు, మహిళలు ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న గిరిజనుల సమస్యలను మూడు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యక్ర మాలను రూపొందించుకోవడం కోసం తమిళనాడులో జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికి అటవి సంరక్షణ నియమాలు 2023 పేరుతో బీజేపీ ప్రభుత్వం చట్టాన్ని తీసుకొ చ్చింది. ఈ చట్టం పూర్తిగా గిరిజనులకు వ్యతిరేకంగా ఉందన్నారు. గిరిజనుల డిమాండ్లను తీసుకొని రాబోయే కాలంలో గిరిజన వీరుల పోరాట స్ఫూర్తితో తమ హక్కుల కోసం పోరాటం చేయాలని వారు అన్నారు. ఇప్పటికి దేశంలో గిరిజన తెగల మధ్య గొడవలు సృష్టించి గిరిజనుల దగ్గర ఉన్నటువంటి సంపదను దోచుకో వడం కోసం కుట్ర పన్నిందని ఉన్నారు. గిరిజనుల బడ్జెట్‌లో నిధులు విడుదల చేస్తున్న ఖర్చు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు.

చెంచులకు రగ్గులు పంపిణీ



అచ్చంపేట : ఎస్ఆర్ఐ వారి సహకారంతో ఆదివారం నల్లమల్ల ప్రాంతంలో నివాసం ఉంటున్న చెంచు కుటుంబాలకు రగ్గులు పంపిణీ చేశారు. రూరల్ ఫౌండేషన్ కొండ చంద్రశేఖర్ అమెరికా వారి సహకారంతో పుల్లాయపల్లి ఈర్లపెంట, కొల్లంపెంటలలో 150మంది కుటుంబాలకు రగ్గులు పంపిణీ చేశారు. గత పది సంవత్సరాలుగా చెంచు కుటుంబాలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన రాచర్ల శివ, జర్నలిస్ట్ చారకొండ బాలకృష్ణ, సైదులు, శేఖర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వెంకటాచారి ఆదివారం మృతి చెందారు. విషయం తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గ్రామానికి వెళ్లి మృతుడు వెంకటాచారి దేహంపై పూలమాల ఉంచి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.10వేల ఆర్థిక సహాయం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అందజేశారు. కార్యక్రమం లో తాజా, మాజీ ప్రజా, ప్రతినిధులు, నాయకులు, యువకులు. పాల్గొన్నారు.

వాల్మీకి బోయలకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

- గాంధీభవన్‌కు బయలుదేరిన వాల్మీకులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వాల్మీకి బోయలకు టికెట్ ఇవ్వాలని వాల్మీకి సంఘం నాయకులు కోరారు. ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని, ఏఐసీసీ కార్యదర్శి ,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని కలిసి కాంగ్రెస్ పార్టీ టికెట్ అభ్యర్థించడానికి వాల్మీకి బోయలు దాదాపు భారీ సంఖ్యలో వాల్మీకి నాయకులు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో 70వేలకు పైగా వాల్మీకి ఓటర్లు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు వైండింగ్ రాములు ,మధుసూదన్ బాబు ,వీరబాబు ,బల్గెర హనుమంతు నాయుడు ,నాగ శంకర్ ,సద్దల రాములు ,కోటేష్ ,సంగాల నర్సిములు ,గద్వాల్ తిమ్మప్ప ,సురేష్ ,వేణు ,రఘు నాయుడు ,సర్పంచు ఆంజనేయులు ,వీరన్న వాల్మీకి ప్రజాప్రతినిధులు,వాల్మీకి సంఘం నాయకులు , యువకులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లతో .. ఇబ్బందులు

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



గట్టు : మండల కేంద్రంలో చిన్నపాటి వర్షానికే రోడ్లు బురద మయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన రోడ్లను పరిశీలిస్తూ అనంతరం ఆయన మాట్లా డు తూ గట్టు మండల కేంద్రంలో రహదారులన్నీ గుంతల వల్ల చిన్నపాటి వర్షానికే బురదమయం అవుతున్నాయని, బంగ్లా కుటుంబ పాలకులకు కేవలం అక్రమ సంపాధన మీదఉన్నా ధ్యాస, ఈ ప్రాంత అభివృద్ధి పై లేదని అన్నారు. దశబ్దాల మీ కుటుంబ పాలనలో ఇప్పటికి ఈ మండలం వెనుక బాటు తనానికి గురయ్యిందని అన్నారు. వెంటనే అధికారులు, నాయకులు స్పందించి గోతుల మయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయాలని అన్నారు. అలాగే పూర్తి స్థాయిలో రహదారులు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు జిల్లా కార్యదర్శి లవన్న, నాయకులు విష్ణు, తిమ్మప్ప, అమరేష్, లక్ష్మన్న పరుశరాముడు, గోపాల్ నేతన్న, చిన్నా రాముడు, భూపతి, జగదీశ్, తిమ్మేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 1న అలయ్ బలయ్‌ని విజయవంతం చేయండి

- ముదిరాజ్ చైతన్య వేధిక సభ్యులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ముదిరాజ్ లను చైతన్యం చేస్తూ అక్టోబర్ 1న హైదరాబాద్ లో ముదిరాజ్ చైతన్య వేధిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ చైతన్య వేధిక సభ్యులు శివముదిరాజ్, రమేష్ ముదిరాజ్, నరసింహ్మా ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, రాష్ట్ర మత్స్యకార సొసైటీ ఉపాధ్యక్షురాలు పుష్పలత పిలుపునిచ్చారు. ఆదివారం గద్వాల పట్టణంలోని టీఎన్ జీఓ భవనంలో టిఆర్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర ముదిరాజ్ ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమం గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనాబా దామాషా ప్రకారం అత్యధికంగా ఉన్న ముదిరాజ్ లను అన్ని రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్ ఐక్యతను చాటుకునేందుకు ఆయా పార్టీల నుంచి అత్యధికంగా సీట్లను సాధించుకోవాల్సిన అవసరముందన్నారు. ముదిరాజ్‌లను చైతన్యం చేసి స్వతంత్య అభ్యర్థులుగా నిలబెట్టి చట్టసభలోకి పంపుతామన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ముదిరాజ్ లను భాగస్వాములు చేసే విధంగా గద్వాలలో పర్యటించినట్లు పేర్కొన్నారు.

మద్దని రాములును.. పరామర్శించిన ఎంపీపీ



పెద్దకొత్తపల్లి : మండలంలోని వెన్నచర్ల గ్రామానికి చెందినమద్దని రాములు యక్సిడెంట్ లో గాయ పడ్డ విషయం తెలుసుకున్న ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఇంటికి వెళ్లి మద్దని రాముని పరమర్శించారు. వివరాలు తెలుసుకొని గాయపడ్డ రాములుకు చికిత్స నిమిత్తం రూ.5000 వేల ఆర్థికసహాయం చేసి ఉదారతనం చాటుకున్నారు. పరామర్శించిన వారిలో వెన్న చర్లఎంపీటీసీ డీ.రవి కుమార్ ,మాజీ ఉప సర్పంచ్ జి. పర్వతాలు, గ్రామ యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



వెల్దండ : వెల్దండ గ్రామానికి చెందిన వానారసి బుజ్జమ్మ (52) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. అంత్యక్రియల నిమిత్తం వెల్దండ కాంగ్రెస్ పార్టీ నాయకులు , సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకట య్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు రూ .5 వేల ఆర్థిక సహాయం అందజేశారు . ఆయన వెంబడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బస్సుమోని శ్రీను , రమేష్, చంద్ర శేకర్, మరేపల్లి శ్రీను, వెంకటయ్య, సాలయ్య మల్లేష్ మట్ట శివ, శివ , రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సీపీ(ఐ)ఎం ఆధ్వర్యంలో నిరసన



ఉండవల్లి : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల అవలంభిస్తుండడాన్ని నిరసిస్తూ ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీపీ(ఐ)ఎం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీ(ఐ)ఎం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధర లు సామాన్యుడికి అందని దూరంలో ఉన్నాయన్నారు. సామాన్యుడు కొని, తినలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం, పప్పు ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందుల బారిన పడుతున్నట్లు వాపోయారు. ప్రభుత్వాల పరిపాలన విధానాలు మారాలని, సామాన్య మానవునికి అందుబాటులో జీవించే విధంగా ప్రభుత్వాలు పరిపాలన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం మండల కార్యదర్శి గడ్డం వెంకట్రాముడు , శివ, మద్దిలేటి , రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లుగా పేరు నమోదు చేసుకునేలా..

చొరవ చూపాలి

- జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



ధరూర్ : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవెల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ సూచించారు. ఆదివారం స్పెషల్ క్యాంపైన్ సందర్భంగా గద్వాల్ నియోజకవర్గంలో ధరూరు మండల పరిధిలోని వారిచర్ల గ్రామంలో పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బీఎల్ ఓ లు ఇంటింటికీ తిరుగుతూ ఓటరు నమోదు చేయాలని అన్నారు. ప్రతి నివాస ప్రాంతంలో ఇంటింటికీ తిరుగుతూ, ఓటరు జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని అన్నారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్‌ల పరిధిలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో పలు పోలింగ్ బూత్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీ.ఎల్.ఓ లు, ఎన్నికల అధికారులు అందుబాటులో ఉండి ఫార్మ్ -6 ఎన్ని వచ్చాయి.. ఇంకా రావలసినవి ఎన్ని ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా పేరు నమోదు చేసుకునేలా చూడాలని బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లకు సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల సందర్భంగా ఎంతమంది పేర్లు నమోదు చేసుకున్నారు.. వారిలో 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎంతమంది ఉన్నారు.. వారి వద్ద నుంచి సేకరించిన ధ్రువపత్రాలు తదితర వివరాలను అదనపు కలెక్టర్ ఆరా తీశారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మృతి చెందిన వారి మరణ ధ్రువపత్రాన్ని కుటుంబ సభ్యుల నుంచి సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. వివిధ కారణాలతో ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు మారినట్లైతే, ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. ధరూర్ మండలం పారిచర్ల , గ్రామా ము లో 19,20 పోలింగ్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి బీఎల్ ఓ లకు తగు సూచనలు చేశారు.

ఆడపిల్లల చదువు.. దేశానికి వెలుగు

- రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ



గట్టు : ఆడపిల్లల చదువు దేశానికి వెలుగు అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ అన్నారు. ఆదివారం శాస్త్రీయ విద్య అనే అంశంపై గట్టు మండల కేంద్రంలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ జేసీ జూనియర్ బాలికల కళాశాలలో విద్యార్థులకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హాజరై మాట్లాడుతూ సైన్స్‌ను మార్కుల కోసమే గాని నిత్య జీవిత వినియోగంలో ఆ చదువును వినియోగించుకోవాలన్నారు. ప్రతి దానిని ప్రశ్నించాలని తెలియజేశారు. ఆడపిల్ల చదువు దేశానికి వెలుగు అని అంటూ మొన్న చంద్రయాన్-3 ల్యాండింగ్ లో విజయం సాధించుటలో విశేష కృషి చేసినది మహిళా శాస్త్ర వేత్త ల టీం అని, శనివారం (02.09.2023) సూర్యయాన్ లో భాగంగా ఆదిత్య ఎల్ -1 ను విజయవంతంగా ప్రయోగించిన శాస్త్రవేత్త ల టీం కు డైరెక్టర్ గా వ్యవహరించిన మహిళా శాస్త్ర వేత్త "నైగర్ షాజీ" విశేషకృషి చేశారని తెలిపారు. జన విజ్ఞానవేదిక రాష్ట్ర శాస్త్రీయ దృక్పథం తో ప్రతి ఒక్కరం నడుచుకున్నట్లైతే శాస్త్రీయ సమాజం ఏర్పడుతుందన్నారు. సైన్స్ పుస్తకాలలో చదువుకున్న చదువును నిత్యజీవిత వినియోగంలో సక్రమంగా వినియోగించుకోక పోవడంతో నేడు చాలా మంది కాలికి నల్లదారాలు కట్టుకొనే పరిస్థితి కనిపిస్తున్నదన్నారు. ఇలా అనేక మూఢనమ్మకాలలో మేధావులు సైతం కొట్టుకుపోతున్నారన్నారు. దానికి అసలైన కారణం శాస్త్రీయ దృక్పథంతో చదువుకోకపోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ వెంకటేశ్వర్ల.. ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి. నర్మద తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ : తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఫుడ్ కమిషన్ చైర్మన్ గా ఎన్నికైన గోలి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి కేసీఆర్ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముందు ముందు మరిన్ని పదవులు అధిరోహించాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించినట్లు గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

బోనాల ఉత్సవాల్లో.. ఎమ్మెల్యే



వెల్దండ : మండలంలోని బర్కత్ పల్లి గ్రామంలో ఆదివారం జరిగిన మహంకాళి బోనాల ఉత్సవాలలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భీరయ్య ఆధ్వర్యంలో గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తుల తో పాటు బోనాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే మహంకాళి అమ్మవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తో పాటు మండల నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

నాయకత్వం లేకనే.. కార్యకర్తల్లో కలకలం

- టికెట్ల కోసమే చర్చలు కానీ.. పార్టీ కోసం కష్టమే
- ఎవరికీ వారు దుమారం



మదనాపురం : కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం సరిగ్గా లేకనే కార్యకర్తలలో నిరాశ తీవ్ర స్థాయిలో ఉందని ఆ పార్టీలోని పలువురు నాయకులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో డోకుర్ పవన్ కుమార్ రెడ్డి గత ఎన్నికల్లో పోటీ చేసేంత వరకు వర్గవిభేదాలు యెట్లుంటాయో తెలియదని, ఎప్పుడైతే పవన్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరెనో... అప్పటి నుంచి నియోజ కవర్గంలో అయితే నాయకులు పుట్టుకొ స్తున్నరు కానీ కార్యకర్తల్లో మాత్రం చురుకైన చిగురి ంపులు లేకుండా పోయాయని వాపో తున్నారు. మండలములోని నాయకులు కష్టపడి పార్టీ కోసం పని చేయరు కానీ ఉన్నత నాయకులు వస్తె మాత్రం హడావుడి చేస్తూ వారి మదిలో అలంకరణగా మారుతారని అలాంటి వారిదే నియోజకవర్గాల్లోని నాయకులకు అద్దినట్లుగా కనబడుతుందంటున్నారు. ఎవరైనా ప్రభుత్వాలు చేసే వైఫల్యాలపై వెలువెత్తు తారు కానీ ఇక్కడ మాత్రం కాంగ్రెస్ లో ఉండే ముగ్గురి కోసం కొట్లాడటం జరుగుందని విమర్శలు గుప్పిస్తున్నారు. నియోజకవర్గంలోని నాయకులకు నిలబడాలని ఉన్నా గెలవాలి అనే సిద్ధాంతం లేనట్లు ఉందంటున్నారు. ఇదిలా ఉంటే మరోమారు కారే హై స్పీతో ముందుకెళ్తోందని సూచిస్తున్నారు. నియోజకవర్గ నాయకులు కలవరూ మండల నాయకులు ఒక్కటై సాగరూ..ఇట్ల ఉంటే కార్యకర్తలు కష్టాల పాలేనంటున్నారు. ఈ మధ్యలో అయితే ఒక నాయకుడు తన ఇష్టానుసారంగా పదవులను మండల వారికి కట్టబెట్టారు కానీ వారు ఆ పదవులను అనుభవించకుండానే అధికార పార్టీలో చేరారని, దేవరకద్ర నియోజ కవర్గ కాంగ్రెస్‌ని తమ ఇష్టరీతిలో నడుపుకుంటూ ప్రజల మధ్య అసహించు కునేల ప్రవర్తన ఉందని విరుచుకుపడుతున్నారు.

జీపీ కార్మికుల విస్తృతస్థాయి సమావేశం



వనపర్తి : వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం గ్రామపంచాయతీ కార్మికుల విస్తృత స్థాయి సమావేశము జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ లో పి. శ్రీనివాసులు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ 34 రోజుల గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ప్రభుత్వం హామీ మేరకు విరమించిన నేటికీ గ్రామపంచాయతీ కార్మికుల ప్రధానమైన కోర్కెలు మల్టీపర్పస్ వర్కరు రద్దు కాలేదని, కారోబారు, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వలేదు, సహాయ కార్యదర్శి, కనీస వేతనము జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికుల వలె రూ .15,600/-, 19500/- కేటగిరీల వేతనాలు ఇవ్వలేదని కేవలం ప్రమాద బీమా ఐదు లక్షలు ప్రకటించడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి కరోనాకాలంలో ప్రాణాలు తెగించి పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికులకు, సపై అన్న సలాం అంటున్న ముఖ్యమంత్రి సలాములు కావు. కడపకు తిండి కావాలని, కనీస వేతనాలు కావాలని డిమాండ్ చేశారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె డిమాండ్లు పరిష్కారం చేస్తే మంచిదని, లేదంటే అవసరమనుకుంటే దశల వారీగా పోరాటం, సమ్మె కూడా జేఏసీ సిద్ధమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన ఖిల్లా ఘనపూర్ మండలం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పాన్గంటి శ్రీనివాసులు, కోశాధికారిగా ఏ. వెంకటేష్ ,ఉపాధ్యక్షులుగా ఎం. దాసు, జీ .పుష్ప ,ఎం. నరసింహులు ,సహాయ కార్యదర్శిగా పీ. శ్రీనివాసులు, విజయలక్ష్మి, కొండ బాలయ్య, క్షపతి, గంగాదేవి 23 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చిన్నారెడ్డి హటావో.. కాంగ్రెస్ బచావో..



వనపర్తి : చిన్నారెడ్డి హటావో కాంగ్రెస్సు బచావో అంటూ.. వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోని గాంధీభవన్లో ఎన్నికల కమిటీ మీటింగ్ జరుగుతున్న నేపథ్యంలో పై నినాదంతో ఆదివారం పీసీసీ కమిటీ మెంబర్లకు, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్కకి, మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకు లకు మెమొరండం ఇచ్చి వనపర్తి కాంగ్రెస్సు రక్షిం చాలని, కాంగ్రెస్ గెలవాలంటే కొత్తవారికి అవకాశం ఇవ్వాలని విన్నవించారు. అలాగే పీసీసీ మాజీ అధ్యక్షులు ఉత్తంకుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, బీసీ నాయకులు వి. హనుమంతరావు వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు , అజారుద్దీన్ కు, పొన్నాల లక్ష్మయ్య కు, బొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వనపర్తి పరిస్థితిపై వివరిం వివరిం చినట్లు సమాచారం. మాజీ మంత్రి చిన్నారెడ్డి నిలబడితే , డిపాజిట్ కూడా రాదని, కార్యకర్తలను చూస్తూ ఎలక్షన్ల చేసే వ్యక్తులు గెలుస్తారని ఈ సందర్భంగా వారికి అన్ని విషయాలు వివరించినట్లు తెలుస్తోంది.

ఈ కార్యక్రమంలో బీసీసీ డెలిగేట్ శంకర్ ప్రసాద్, మాజీ పిసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, మాజీ ఎంపీ పీ శంకర్ నాయక్, సోలిపురం రవీందర్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు గం ధం రాజ శేఖర్, ఉమ్మల రాములు, తిమ్మన్నగారి రా ములు, రాజాగౌడ్, వినయ్ రంజిత్, పాండు తదితరులు ఉన్నారు.





వధూవరులను ఆశ్వీరదించిన ఎమ్మెల్యే

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామానికి చెందిన కేతురి చంద్రకళ- వెంకటేశ్వర్లు ఆహ్వానం మేరకు.. వారి కుమారుడు శీరామ్- మమత లో పెళ్లి కి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని ఆశీర్వదించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అదే గ్రామానికి చెందిన మేకల కృష్ణయ్య ఆహ్వానం మేరకు వారి కుమారుడు చంద్రశేఖర్-చందన (గాయత్రి) ల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని దీవించి.. పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



నవతెలంగాణ 5
నారాయణపేట
సోమవారం 04 సెప్టెంబర్ 2023

ఆకస్మికంగా తహసీల్దార్ కార్యాలయం తనిఖీ



మరికల్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈవీఎం అవగాహనపై ఆరా తీశారు. కొత్త ఓటర్ కార్డు, సవరణ వంటి అంశాలపై తహసీల్దార్ సునీత, నాయబ్ తహసీల్దార్ పావని రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, ఆర్ ఐ, సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, కంప్యూటర్ ఆపరేటర్ రవి, రమేష్ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘన సన్మానం..



గట్టు : కాంగ్రెస్ పార్టీ తాలూకా కో -ఆర్డినేటర్, జెడ్పీ చైర్ సరితను జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జెడ్పీ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా తుమ్మలపల్లి రవి నాయుడు కలిశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు నియామకమైన సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ ఆ యన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖరరెడ్డి, రఘు రెడ్డి, రవి కుమార్, మనోహర్, భీమేశ్, రాహుల్, విశ్వనాథ్, భీముడు, గాండ్ల రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మండలంగా ప్రకటించే వరకు పోరాటం



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని అతిపెద్ద గ్రామమైన కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించే వరకు పోరాటం చేస్తామని మండల సాధన సమితి కో కన్వీనర్ బాల్‌రామ్ అన్నారు. ఆదివారం కోటకొండ గ్రామంలో జరుగుతున్న మండల సాధన సమితి రిలే దీక్షల్లో బలరాం పాల్గొని ప్రసంగించారు. కోటకొండ గ్రామంను మండల కేంద్రంగా ప్రకటించాలని 117 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవటం సరైనది కాదని అన్నారు. ప్రజల సౌకర్యం కోసం, పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద గ్రామాలను మండల కేంద్రంగా ప్రకటిస్తున్నదని, కానీ కోటకొండకు అన్నిఅర్హతలు ఉన్నప్పటికీ మండలంగా ప్రకటించడంలో ప్రభుత్వానికి వచ్చిన కష్టమేమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయ లక్ష్మి, కోటకొండ మండల సాధన సమితి కో కన్వీనర్‌లు యాదగిరి, ఎడ్ల రాజు, ప్రభు, కాశన్న, ప్రజాపంథా నాయకులు నారాయణ, చన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుల సంక్షేమానికి.. ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

- జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్



ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం గీతా కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించి గౌడ, గీతా కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. తాటి , ఈత చెట్లు ఎక్కేందుకు వెళ్లి గీత కార్మికుడు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తాడో.. వస్తాడో రాడో అన్న ఉత్కంఠతతో జీవితాన్ని గడుపుతున్న గీతా కార్మికుల రాత మారే దెన్నడని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిజాం సుదీర్ఘ పాలన నాటి నుంచి ఇప్పటికీ వేదనాభరిత జీవితాలను అనుభవిస్తున్న గీతా కార్మికుల జీవితాలు రోజురోజుకు దిగజారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక హంగుల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెట్లను నరికి వేస్తున్నారని, మరోవైపు ముగి పురుగు తాకి గ్రామాల్లో తాటి, ఈత చెట్లు అంతరించిపోతున్నాయని వాపోయారు. దీనికి తోడు గ్రామాల్లో బెల్ట్ షాపుల అనుమతితో మద్యం ఏరులై పారుతుండటంతో కులవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గీతా కార్మికులకు ఉపాధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గీత కార్మికుల సంక్షేమం కోసం గీతా బందు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

జేపీసీ కమిటీ ఎన్నిక..



మగనూర్ : రాష్ట్ర జేఏసీ నాయకులు గంగుల కృష్ణారెడ్డి , నీరటి రాఘవేందర్ నాయుడు ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో తెలంగాణ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా సీ. ఎల్లా గౌడ్ , గౌరవ అధ్యక్షులుగా నారాయణ, ప్రధాన కార్యదర్శిగా అల్తాఫ్ హుసేన్, మహిళ అధ్యక్షురాలిగా పావని, ఉపాధ్యక్షులుగా కే. నరేష్ గౌడ్, నిరంజన్, రామ్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా రత్నమాల, కోశాధికారిగా మహిపాల్, జిల్లా సహాయ కార్యదర్శులుగా స్వాతి, నారాయణ చారి, టీ. చైతన్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నారాయణ పవర్, ఆర్గనైజింగ్ సెక్రటరిగా ఉషనప్ప, ప్రచార కార్యదర్శులు ఆరిఫ్ ఖాన్, శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకునారు. అనంతరం అధ్యక్షులు సీ.ఎల్లా గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం త ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని లేదా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం .. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని అన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉద్యోగంలో మరణించిన ఉద్యోగికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని , ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

నేటి ధర్నాను విజయవంతం చేయండి

నారాయణపేటటౌన్ : పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం నిర్వహించనున్న మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు గత తొమ్మిది నెలల పెండింగ్ బిల్లులు 2022 మార్చి 15న అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించి పెంచిన వేతనాలను విడుదల చేయాలని మండల కార్యాలయం ముందు జరుగు ధర్నాకు మధ్యాహ్న భోజన కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నత్తనడకన బైరాపురం బ్రిడ్జి నిర్మాణం

- అధికారుల పర్యవేక్షణ కరువు
- ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్లు

ఉండవల్లి : బైరాపురం బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి ఐదు నెలలు కావస్తున్న పనులు నత్తనడకగా కొనసాగుతున్నాయి. సమీప గ్రామాల్లోని ప్రజలందరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు వెళ్లేందుకు ఈ బ్రిడ్జి మీద నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నది. వర్షాలు లేకపోవడంతో పనులు వేగవంతంగా చేపట్టాల్సి ఉండగా కాంట్రాక్టర్లు పనులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ఆర్ అండ్ బీ అధికారులు నిత్యం పనుల దగ్గర ఉండి చేయాల్సి ఉండగా అవేమి జరగని పరిస్థితి నెలకొంది. దాదాపు రూ.70 లక్షల వరకు పనులు బ్రిడ్జితో పాటు బీట్ రోడ్డు సైతం వేయాల్సి ఉన్నది. ఇంతవరకు బ్రిడ్జి మోక్షం లేకపోవడంతో గ్రామాల్లోని ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనుల్లో వేగవంతంగా చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

వందశాతం ఓటర్ నమోదు చేయాలి : కలెక్టర్





నారాయణపేట టౌన్ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవెల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. వారం రోజుల పాటు ఇంటింటికి తిరుగుతు,ఓటరు జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి ఓటర్ నమోదు చేయించాలని అన్నారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్ ల పరిధిలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ ఆదివారం నర్వ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంతో పాటు పలు పోలింగ్ బూత్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీఎల్ఓలు, ఎన్నికల అధికారులు అందుబాటులో ఉన్నారా ? అని ఆరా తీశారు. అన్ని నియో జకవర్గాల పరిధిలో హాజరును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు వెంబడ ఉంచుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల సందర్భంగా ఎంతమంది పేర్లు నమోదు చేసుకున్నారు.. వారిలో 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎంతమంది ఉన్నారు.. వారి వద్ద నుంచి సేకరించిన ధ్రువపత్రాలు తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఓట ర్ జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మృ తి చెందిన వారి మరణ ధ్రువపత్రాన్ని కుటుంబ సభ్యుల నుంచి సేకరించి క్షుణ్ణ ంగా పరిశీలించాలని సూచించారు. వివిధ కారణాలతో ఎక్కడైనా పోలింగ్ కేంద్రా లు మారినట్లైతే, ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ఓటర్లకు తెలియజేయాలని, తద్వా రా వారు పోలింగ్ సమయంలో గందరగోళానికి గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోగల్గుతారని అన్నారు. ప్రత్యేక శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నారాయణపేట ఆర్డీవో కార్యాలయాన్ని తనిఖీ చేసి కంప్యూటర్ లో ఫీడింగ్ పరిశీలన చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు రెవెన్యూ కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్.డీ.ఓ. రాంచందర్, తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్, సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలపై పోలీస్‌లకు శిక్షణ



నారాయణపేట టౌన్ : రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు, చేపట్టవలసిన చర్యలపై జిల్లా పోలీసు అధికారులకు ఆదివారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ వెంకటేశ్వరరావు ప్రొజెక్టర్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన నియమావళి, చట్టాలపై అధికారులకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలీసులు ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ , క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకే పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని సూచించారు.



ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుంది అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పరిధిలో దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పాత నేరస్తులపై పగడ్బందీగా నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు .పెండిగ్ కేసులను వెంటనే ట్రేస్ అవుట్ చేయాలని అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో బాధితులు సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, డీసీఆర్బీ డీఎస్పీ వెంకటేశ్వర రావు, సీఐలు రవి బాబు, శ్రీకాంత్ రెడ్డి, రామ్ లాల్, జనార్ధన్, రాజేందర్, ఎస్సై లు, ఎలక్షన్ సెల్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ విగ్రహ ప్రతిష్టాపనకు శ్రీకారం



ధన్వాడ : నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం పాత పల్లి గ్రామంలో పీడీఎస్‌యూ, పీ వై ఎల్ ఆధ్వర్యంలో విప్లవ వీర యువ కిశోర్ బ్రిటిష్ గుండె ల్లో రైళ్లు పరిగెత్తించిన షహీద్ భగత్‌సింగ్ విగ్రహం ఏర్పాటుకు సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆదివారం శ్రామిక భవనంలో జనరల్ బాడీ నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కే.టేరప్ప అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సీపీఐ (ఎంఎల్)ప్రజా పంథా రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ , పార్టీ మక్తల్ డివిజన్ నాయకులు సలీమ్ మాట్లా డుతూ భారతదేశంలో నేటి పరిస్థితులు రాజకీయాలకు అతీతంగా పనిచే స్తున్నాయి కానీ ప్రజల పట్ల పోరాడే నాయకులు ఏ ఒక్కరూ కూడా లేరని, అట్లాగే యువత అనేక రకాల అలవాట్లకు దారితీస్తున్నారని, మంచి మార్గాన్ని ఎన్నుకోకపోవడంతో యువత జీవితం వ్యర్థం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి రాజకీయాలు యువతకు మందు, డబ్బు, మతాలకు దారితీస్తు న్నాయని పేర్కొన్నారు. నేటి యువత తల్లిదండ్రులను ,అక్కా చెల్లెళ్లను, అన్నదమ్ములు, బంధువుల ప్రేమ అభిప్రాయాలు కోల్పోయి ద్వేషం , కోపం పెంచుకొని వారిని దూషిస్తున్నారని అన్నారు. వీటన్నిటికీ ముఖ్య కారణం మద్యం, నేటి రాజకీయాలుగా చెప్పవచ్చని అన్నారు. షాహిద్ భగత్ సింగ్ , చంద్రశేఖర్ ఆజాద్ , అల్లూరి సీతారామరాజులను కనీసం తెలుసు కోవడం కూడా అనవసరం అనే రీతిలో యువత ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు పాత పల్లి లో యువతరానికి మంచి పట్టుదల ప్రాధాన్యత ఉన్నదని, వారిలో రాజకీయం కోణంతో పాటు దేశ స్వాతంత్ర్య సమరయోధుల పట్ల స్త్రీ పురుషుల సమానత్వం పట్ల మంచి చెడు అలవాట్ల పట్ల పాతపల్లి యువతరానికి మంచి పేరు ఉన్నందున నేడు పాతపల్లిలో షాహిద్ భగత్ సింగ్ విగ్రహానికి పూనుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా గ్రామ సెక్రెటరీ వై నర్సింలు, ఏఐకేఎస్ జిల్లా నాయకులు, గ్రామ సర్పంచ్ జీ. కృష్ణయ్య , పీ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధు, సభ్యులు తిరు మలేష్, పీవైఎల్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు బీ బాలు , పీడీ ఎస్ యూ, ఐఎఫ్‌టీయూ, వై ఎస్ ఆర్ రైతు సంఘం నాయకులు , విద్యార్థి, , యువ జనులు, గ్రామస్తులు గ్రామ కూడలీలో రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ , గ్రామ పార్టీ నాయకులు తెలుగు సాయప్ప, అందేరి ఎల్లప్ప , కురువ హను మంత్ , గ్రామ యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ బంధు ప్రవేశపెట్టాలి : ఎన్పీఆర్డీ



నారాయణపేటటౌన్ : వికలాంగుల సంక్షేమం, సాధికారత కోసం వికలాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలని , ఆత్మ గౌరవం, హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం. అడివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుబాబు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. వికలాంగులహక్కుల జాతీయ వేదిక నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలపై రావలసిన పథకాలపై ప్రసంగించారు. 2.68 కోట్ల మంది వికలాంగులు ఉంటే తెలంగాణ రాష్ట్రంలో 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో వికలాంగులు12.2శాతం ఉన్నారనీ, వీరి సంక్షేమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎందుకు పట్టడం లేదని ప్రశ్నించారు. వికలాంగులకు విద్యా, ఉపాధి దక్కడం లేదని అన్నారు. వికలాంగులలో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికలాం గుల జనాభాకు అనుగుణంగా విద్యా సంస్థలు ఏ ర్పాటు చేయాలని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసి ంచి ఉపాధి లేక నిరుద్యోగులుగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా ఉపాధి కల్పన కోసం ప్రత్యేక పాలసీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో 50 లక్షల మంది ఆటిజం కలిగిన వారు ఉన్నారనీ, తెలంగాణ రాష్ట్రంలో ఆటి జం సమస్య కలిగిన పిల్లలు 5 లక్షల మంది ఉన్నా రని, వీరందరికీ ప్రభుత్వం ఉచితంగా థెరపీ అందిం చేందుకు థెరపీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆటిజం కలిగిన వారిలో 40 శాతం మంది మాట్లాడ లేక పోతున్నారని అన్నారు. దేశంలో 15నుండి 20 శాతం మంది వినికిడి సమస్యతో బాధపడుతున్నరని, 2050 నాటికి ప్రతి నలుగురిల ో ఒక్కరికి వినికిడి లోపం వస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిం చిందని పేర్కొ న్నారు. వినికిడి లోపం ఏర్పడు తుం దని పుట్టిన ప్రతి శిశువుకు వినికిడి పరీక్షలు నిర్వహి ంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 12.4 శాతం మంది వికలాంగులు వైద్య పరమైన పునరా వాస సేవలు, 8 శాతం మాత్రమే సహాయ పరిక రాలు, 15శాతం మంది ఆరోగ్య సేవలు, 10.5శాతం మం ది సంక్షేమ సేవలు పొందు తున్నారని అన్నారు. 51 శాతం మంది పాఠశాలలకు వెళ్తే 5 శాతం మంది పిల్లలకు మాత్రమే ప్రత్యేక విద్యా అందుతుందని అన్నారు.44.4 శాతం మంది వికలాంగులు ఏదో ఒక పని చేస్తుంటే 55.6శాతం మంది వికలాంగులు ఉపాధి లేక నిరుద్యోగులుగా ఉంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాక్సెస్బుల్ ఇండియా క్యాంపెయిన్ ద్వారా 2018 నాటికి ప్రధాన పట్టణాల్లో 50 శాతం కార్యాలయాలు వికలాంగులకు అందుబాటులోకి తేవడానికి1182 స్థలాలను గుర్తిస్తే నేటికీ 482 మాత్రమే అందుబాటులోకి వచ్చాయనీ అన్నారు. మనసిక వికలాంగుల సంరక్షణ కోసం ప్రవేశ పెట్టిన మెంటల్ హెల్త్ కేర్ ఆక్ట్ను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగుల సహాయకులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలనే 2016 ఆర్పీడీ చట్టం సెక్షన్ 24ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలలో 25 శాతం అదనంగా ఇవ్వాలని, చట్టంలో ఉందని దాన్ని వెంటనే అమలు చేసి ప్రభుత్వ పథకాలకు వర్తింప చేయాలని కోరారు.40 శాతం వైకల్యం కలిగిన వికలాంగులకు యూనిక్ డిసెబుల్డ్ గుర్తింపు కార్డ్ మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే.కాశప్ప, జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, బాబు, బాలరాజ్ జిల్లా సహాయ కార్యదర్శిలు కతల్, కృష్ణరవి, పెంటప్ప, బాబు, నరసప్ప, జిల్లానాయకులు తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

శంఖారావానికి తరలిన నాయకులు



ఊట్కూర్ : హైదరాబాదులో జరిగే పద్మశాలి శంఖారావానికి ఉట్కూరు మండలం నుంచి పద్మశాలి సంఘం నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. మండల పరిధిలోని చిన్నపోర్ల, పులిమామిడి, ఊట్కూర్ తదితర గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా నాయకులు జన్ను ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక, రాజకీయ, ఆర్థికంగా వెనుకబడి ఉన్న పద్మశాలీలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పద్మశాలీలకు బ్యాంకుల ద్వారా ప్రత్యేక రుణాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కృష్ణ మీనన్, ఏర్పుల మనోహర్,లక్ష్మీనారాయణ, తిరుపతి, రాము, ఆనంద్, శ్రీనివాసులు , నారాయణ, విఠోబా, మహేష్ తదితరులు తరలివెళ్లారు.

అనర్హులకు ఆసరా పింఛన్లు...?

మరికల్ : మండలకేంద్రంలో వివిధ మండలాల పరిధిలోని గ్రామాలలో అర్హత లేని వారికి ఆసరా, పింఛన్ ఎలా అమలు చేశారన్న విషయంపై ప్రజలు ముక్కుమీద వేలువేసుకుం టున్నారు. ఇక సదరం సర్టిఫికెట్ల విషయానికి వస్తే, మధ్య దళారీ లు అదే పనిగట్టుకుని పైరవీలు చేస్తూ మీకు అంగవైకల్యం ఉందని సర్టిఫికెట్లు ఇప్పిస్తా మని ప్రజలను మభ్యపెడుతూ చేతికి అందినంత దోచుకుంటున్నారని పలువురు చర్చించు కోవడం కొసమెరుపు. సదరం సర్టిఫికెట్ పొందాలనుకున్నవారు రెండు సంవ త్సరాలకు రూ.5,000/ నాలుగుసం వత్సరాలకు 8,000/జీవితమంతా పింఛన్ రావడానికి రూ.15,000 వేల నుంచి రూ. 20,000 /వేల వర కు అంగవైకల్యంపై సదరం సర్టిఫికెట్ ఇప్పించి దోచుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతినెల సదరం అప్డేట్‌లో సమాచారం వెలువడిన వెంటనే, మధ్య దళారీలు పైరవీలు మొదలుపెడతారు, పైరవీకారులకు అండగా, లబ్ధిదారులు సదరం సర్టిఫికెట్ పొందడానికి ఒకరోజు ముందే దళారీలు ఎవరైతే సదరం సర్టిఫికెట్ కావాలనుకున్న వారితో ఫోన్ నెంబర్ సేకరించి, మీసేవలో వారి పేరు పైన ఆన్లైన్లో అప్లై చేసిన తర్వాత, మధ్య దళారీలు క్యాంపు కన్నా ముందు డాక్టర్లను సంప్రదిస్తారు. శిబిరం రోజు మధ్య దళారీలు లబ్ధిదారులను వెంట తీసుకువెళ్లి అక్కడ ఏవిధంగా అయితే మాట్లాడారో అదే ప్రకారంగా సర్టిఫికెట్లు లబ్ధిదారునికి చేతికి అందిస్తారని ప్రజలు బహిరంగంగా చర్చించుకోవడం కొసమెరుపు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పింఛన్లు, సదరం సర్టిఫికేట్లపై విచారణ జరిపించాలని స్థానికులు కోరు తున్నారు.

వివాహ వేడుకల్లో.. గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూర్ : గద్వాల నియోజకవర్గంలో ఆదివారం జరిగిన వివిధ వివాహ వేడుకల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ధరూర్ మండల కేంద్రంలో నూతన గృహప్రవేశం లో పాల్గొని గృహ యజమానికి శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీన ర్ బుచ్చి బాబు, కార్యదర్శి లవన్న, నాయ కులు విష్ణు, తిమ్మప్ప, బలరాం నాయుడు, పరశు రాముడు, లక్ష్మన్న, గోపాల్, నేతన్న, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

